కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 27, జులై 2026 16 పేజీలు



వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి మరో రూ.99.40కోట్లు

వేములవాడ, ప్రభాతవార్త

దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.99.40కోట్లు మంజూరు చేసింది.



ఏజెన్సీలో.. మావోయిస్టుల ఎర్రజెండాల కలకలం..

ఈ నెల 30వరకు బంద్ పాటించాలని పిలుపు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

దేశంలో మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంస్థల నక్సలైట్ల మూలాలను 2026 మార్చి 31వరకు కూకటి వేళ్లతో పీకివేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ -1, కగార్ -2లను దేశ వ్యాప్తంగా ఏకకాలంలో అమలుచేసి ఆశించిన దానికంటే పెద్దమొత్తంలో సఫలీకృతం అయినప్పటికి గడువు ముగిసి నాలుగు మాసాలుగా కావస్తుండగా, తిరిగి కొద్ది రోజులుగా ఆటు చత్తీస్‌ఘడ్, బీజాపూర్, కాంకేర్ ఇటు మహారాష్ట్ర, గడ్చిరోలి ఏజెన్సీ ప్రాంతాలలో మావోయిస్టు పేరుతో రహదారుల వెంట ప్రభుత్వ భవనాల వద్ద ఎర్రజెండాలు వాల్ పోస్టర్‌లు, కరపత్రాలు ఒక్కసారిగా దర్శనం మివ్వడంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీస్ యాంత్రాంగంలో ఒక్కసారిగా కలకలం రేగింది.



నిధుల కొరత, భూసేకరణతో నిలిచిపోతున్న ప్రాజెక్టులు

రోడ్లు, డ్రైనేజీ పనుల ఆలస్యంతో ప్రజలకు నిత్య ఇబ్బందులు

ఖాళీ పోస్టులు, సమన్వయ లోపంతో పర్యవేక్షణ దెబ్బ

పనులు వేగవంతం చేస్తామంటున్న అధికారులు



నత్తనడకన రామగుండం.. అభివృద్ధి పనులు

గోదావరిఖని, ప్రభాతవార్త :

పారిశ్రామిక నగరమైన రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ఆశించిన వేగంతో ముందుకు సాగకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. రహదారుల విస్తరణ, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణం, సుందరీకరణ, మోలిక వసతుల అభివృద్ధి వంటి కీలక పనులు నెలల తరబడి కొనసాగుతున్నప్పటికీ పూర్తికాకపోవడంతో ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు రోజూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిధుల కొరత, భూసేకరణ సమస్యలు, సిబ్బంది కొరత, అధికారుల పర్యవేక్షణ లోపం వంటి అంశాలు పనుల మందగమనానికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. నగరంలోని ప్రధాన రహదారుల విస్తరణ పనులు ప్రారంభమైనప్పటి నుంచి పలుచోట్ల తవ్వకాలు చేసినా నిర్మాణం పూర్తికాలేదు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి వివిధ కీలక మార్గాల వరకు రహదారులు సగంలోనే ఉండిపోవడంతో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమయ్యాయి. వర్షాలు కురిసినప్పుడు బురద, ఎండాకాలంలో దుమ్ము ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు

పైసలిస్తే.. వైర్లు తొలగిస్తా

తెగిపడిన విద్యుత్ తీగాల తొలగింపులో నిర్లక్ష్యం

పట్టించుకుని కరెంటు అధికారులు

నష్టపోతున్న రైతు

నిజామాబాద్‌లో ఘటన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ఈదురుగాలులకు చేనులో తెగిపడిన విద్యుత్ తీగాలను తొలగించడంలో కరెంటు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పైసలిస్తే తప్ప పనిచేయను అంటూ రైతును ఆరిగోసపెడుతున్నారు. విద్యుత్ వైర్లు తెగిపడి నెల రోజులు కావస్తున్న ఇప్పటివరకు పట్టించుకోకపోవడంతో రైతు పంట చేనులో కలుపుతీత నిలిచిపోయింది. దీంతో చేసేదేమిలేక మహిళ రైతు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లింది. విద్యుత్ వైర్లు ఎందుకు తీయడం లేదని ప్రజాప్రతినిధులు కరెంటు అధికారులను ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ నిరక్ష్యపూర్వక సమాధానం చెపుతున్నారని మహిళ రైతు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చీకట్ల లక్ష్మి, సత్తయ్య అనే రైతు దంపతులు తమకు ఉన్న 37 గుంటల భూమిలో పత్తి సాగుచేసుకున్నారు. ఇటీవల బలమైన ఈదురుగాలు వీయగా, రైతు చేను పై నుండి తీసిన విద్యుత్ తీగాల స్తంబం విరిగిపడింది. సదరు రైతు చేనులో విద్యుత్ తీగాలు పడి నెల రోజులు కావస్తుంది. వైర్లు తొలగించకపోవడంతో ప్రమాదం వాటిల్లుతలుందని పత్తి చేనులో కలుపు కూడా తీయడం లేదని తీవ్రంగా నష్టపోతున్నాని, విద్యుత్ శాఖ హెల్పర్ లచ్చిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా విద్యుత్ సరఫరా ఉన్న రైతులు విద్యుత్ బకాయిలు చెల్లించలేరని, తీగాలు సరిచేయడానికి డబ్బులు ఇస్తే చేస్తానని సమాధానం



నత్తనడకన రామగుండం అభివృద్ధి పనులు

మొదటి పేజీ తరువాయి..

పడుతున్నారు. అత్యవసర సేవల వాహనాల రాకపోకలకు కూడా ఆటంకాలు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల విస్తరణలో భాగంగా పాత నిర్మాణాల తొలగింపు, వ్యాపారుల పునరావాసం కీలక సమస్యగా మారింది. రహదారి పక్కన దశాబ్దాలుగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి ప్రత్యామ్నాయ స్థలాల కేటాయింపులో స్పష్టత లేకపోవడంతో పనులు నిలిచిపోతున్నాయి. సింగరేణి క్వార్టర్ల తొలగింపు అనంతరం అక్కడి వ్యాపారుల భవిష్యత్తుపై సందిగ్ధత నెలకొనడంతో పలుచోట్ల అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రజల జీవనోపాధికి భంగం కలగకుండా అభివృద్ధి చేపట్టాలని వ్యాపారులు కోరుతున్నారు. మరోవైపు నగరపాలక సంస్థలో కీలక పోస్టులు ఖాళీగా ఉండడం పనుల పర్యవేక్షణపై ప్రభావం చూపుతోంది. టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగాల్లో సిబ్బంది కొరత కారణంగా పనుల నాణ్యత, వేగం దెబ్బతింటున్నట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు పనులను నెమ్మదిగా కొనసాగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ అధికారులు, సింగరేణి యాజమాన్యం, కాంట్రాక్టర్ల మధ్య సమన్వయం సరిగా లేకపోవడం కూడా మరో ప్రధాన సమస్యగా మారింది. భూసేకరణ, యుటిలిటీ లైన్ల మార్పు, అనుమతుల ప్రక్రియలో జాప్యం కారణంగా ఇప్పటికే ప్రారంభించిన పనులు కూడా మధ్యలోనే నిలిచిపోతున్నాయి. దీనివల్ల ప్రభుత్వ నిధులు సకాలంలో వినియోగం కాకపోవడంతో పాటు ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందడం ఆలస్యమవుతోంది. పనుల ఆలస్యంతో నగరంలోని చిన్న వ్యాపారులు ఎక్కువగా నష్టపోతున్నారు. రహదారులు తవ్వి వదిలేయడంతో వినియోగదారులు దుకాణాలకు చేరుకోవడం కష్టంగా మారిందని వ్యాపారులు చెబుతున్నారు. దుమ్ము, ధూళి కారణంగా ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి కాలువల నిర్మాణం పూర్తికాకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి ప్రజలు అవస్థలు పడుతున్నారు. అయితే నగర సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. రహదారుల అభివృద్ధి, మోలిక వసతుల విస్తరణ, సుందరీకరణ పనులను దశలవారీగా పూర్తి చేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొంటున్నారు. సింగరేణి పాత క్వార్టర్ల స్థలంలో ఆధునిక షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ద్వారా వ్యాపారులకు మెరుగైన వసతులు కల్పించాలనే ప్రతిపాదన కూడా ముందుకు సాగుతోంది. అభివృద్ధి పనులు వేగవంతం కావాలంటే ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయడం, సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచడం, భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి రామగుండాన్ని ఆధునిక పారిశ్రామిక నగరంగా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చితేనే నగర ప్రజలకు నిజమైన అభివృద్ధి ఫలాలు అందుతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఏజెన్సీలో.. మావోయిస్టుల ఎర్రజెండాల కలకలం..

మొదటి పేజీ తరువాయి..

కొంత కాలంగా ప్రశాంతంగా ఉన్న దండకారణ్యాలలో ఏజెన్సీ ప్రాంతాలైన బుమ్రా ఘడ్ తాలూకా పరిధిలోని ప్రధాన రహదారులు ప్రభుత్వ భవనాల వద్ద ఉత్తర గడ్చిరోలి డివిజన్ మావోయిస్టు కమిటీ పేరుతో పోస్టర్లు వెలువ డ్డాయి. ఈ పోస్టర్లలో జల్, జంగల్, జమీన్ హక్కుల పరిరక్షణతో పాటు స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వా లకు నిరసన తెలుపుతూ, బ్యానర్లలో, పోస్టర్ లలో, కరపత్రాలలో మావోయిస్టులు పిలుపునిచ్చారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తూ బంద్ పాటించాలని బంద్‌లో అత్యవసర సేవలు మినహా రవాణా, వ్యాపారా సంస్థలను ఈ నెల 30వరకు గడ్చిరోలి జిల్లా వ్యాప్తంగా బంద్ పాటించాలని మావోయి స్టులు పిలుపునిచ్చారు. దీనితో ఏజెన్సీ ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఏజెన్సీ ప్రాంతాలు గడ్చిరోలికి సమీపంలో ఉన్న తెలంగాణ కాళేశ్వరం, భద్రాద్రి కొత్తగూడెం, చెర్ల, దుమ్ముగూడెం ప్రాంతాలకు చేరువలో ఉండడంతో తెలంగాణ సరిహద్దు జిల్లాల పోలీస్ యంత్రాంగం ఒక్కసారిగా అలర్ట్ అయింది. అప్పటికే మావోయిస్టుల బంద్ పిలుపు నేపథ్యంలో గడ్చిరోలి ఏజెన్సీ

ప్రాంతంలో గడ్చిరోలి పోలీసులు సి-60 కమాండర్ దళాలు అప్రమత్తమయ్యాయి. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరిహద్దు ప్రాంతాలలో అదనపు భద్రత బలగాలు మోహరించారు. బుమ్రాఘడ్, ఎటపల్లి, అహెరి అటవి ప్రాంతాలలో పోలీస్ భద్రత బలగాలు పెద్ద ఎత్తున కుంబింగ్ నిర్వహిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద వాహానాల తనిఖీలు మరింత కట్టుదిట్టం చేసినట్లు పోలీస్ అధికారులు మీడియాకు వెల్లడించారు. ప్రజలు ఎలాంటి పుకార్లను నమ్మవద్దని అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు సూచించారు. ఏదిఎమైె నప్పటికి దండకారణ్యాలలో వక్షుల కిలకిల రాగాలు తప్ప.. మావోయిస్టుల కదలికలు, భద్రత బలగాలు బూట్ల చప్పుళ్లు అక్కడ వినిపించడం నాలుగు మాసాలు అయినప్పటికి తిరిగి ఏజెన్సీలో బంద్ పిలుపు ఇవ్వడం చర్చానీయాంశంగా మారింది.

వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి మరో రూ.99.40కోట్లు

మొదటి పేజీ తరువాయి..



ఈ మేరకు శనివారంఅధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. తాజా నిధుల మంజూరుతో ప్రభుత్వం ఇప్పటి వరకు విడుదల చేసి నిధుల మొత్తం రూ.249.40కోట్లకు చేరుకున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.50కోట్లు, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్లు విడుదల చేయగా, ఇప్పుడు మరో రూ.99.40కోట్లు మంజూరు చేసింది. సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే సుమారు 45శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. తాజాగా విడుదలైన నిధులతో మిగిలిన నిర్మాణాలు, మౌలిక వసతుల అభివృద్ధి, ఆలయ పరిసరాల సుందరీకరణ, భక్తుల కోసం అవసరమైన సౌకర్యాల కల్పన వంటి పనులను వేగవంతం చేయనున్నారు. నిధుల మంజూరుకు సహకరించిన సిఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శృంగేరి పీఠాధిపతుల శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారిని పలు మార్లు కలిసి రాజన్న ఆలయ అభివృద్ధిపై వారి సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్లడం జరుగుతుంది. త్వరలోనే మరోసారి శృంగేరి వెళ్లి స్వామివారిని కలిసి వారి సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భారీ నిధుల విడుదలతో ఆలయ అభివృద్ధి పనులు మరింత వేగవంతమవుతాయని, త్వరలోనే భక్తులకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పైసలిస్తే.. వైర్లు తొలగిస్తా

మొదటి పేజీ తరువాయి..



ఇచ్చారు. కాగా విద్యుత్ బకాయిలు వేరే రైతులు చెల్లించకపోతే నా చేనులో వైర్లను ఎందుకు తొలగించరని మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయం విద్యుత్ ఏఈ దివ్య దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగాలను తొలగించాలని బాధిత రైతు కోరుతున్నారు.

ఐటీడీఏ గిరిజన దర్బార్‌కు సర్వం సిద్ధం

సకాలంలో హాజరుకావాలి..

యూనిట్ అధికారులకు : పీఓ ఆదేశం

భద్రాచలం, జూలై 26 (ప్రభాతవార్త)



భద్రాచలం ఐటీడీఏ కార్యాల యంలో నేడు నిర్వహించనున్న గిరి జన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికా రులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.గిరిజనులు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించిన ఆయన, సంబంధిత అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు

ప్రజా సంక్షేమం, పార్టీ బలోపేతమే ధ్యేయంగా ముందుకు సాగాలి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్

బూత్ స్థాయి ఏజెంట్లతో మట్టా దయానంద్ సమీక్షా సమావేశం

కల్లూరు, జులై 26, ప్రభాతవార్త



ప్రజా సంక్షేమం, పార్టీ బలోపేతమే ధ్యేయంగా ముందుకు సాగాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ కల్లూరు రైతు వేదికలో ఆదివారం కల్లూరు మండల పరిధిలోని 63 పోలింగ్ బూత్‌ల ఏజెంట్లతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ మాట్లాడుతూ పార్టీకి బూత్ స్థాయి కార్యకర్తలే వెన్నుముక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఏజెంట్ తమ పరిధిలోని 63 బూత్‌లలో ఓటర్లతో నిరంతరం మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత ఉధృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, బి.ఎల్.ఎ లు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్లు అర్జున్ రావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ , కార్యకర్తలు మరియు 63 బూత్‌ల ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఐద్వా పట్టణ అధ్యక్షురాలిగా గంటి జీవనజ్యోతి

నూతన కమిటీ ఎంపిక



భద్రాచలం, ప్రభాతవార్త,జూలై 26

:అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భద్రాచలం పట్టణ అధ్యక్షురాలిగా గంటి జీవనజ్యోతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక చందర్రావు భవనంలో సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి అధ్యక్షతన నిర్వహించిన ఐద్వా పట్టణ విస్తృతస్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.ఇప్పటివరకు జిల్లా కమిటీ సభ్యురాలు, పట్టణ కార్యదర్శివర్గ సభ్యురాలిగా పనిచేసిన గంటి జీవనజ్యోతి మహిళా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆమె ఎన్నిక పట్ల ఐద్వా సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా పట్టణ కార్యదర్శివర్గ సభ్యులుగా గడ్డం నాగలక్ష్మి , దేవ గుప్త, కనకశ్రీలను ఎంపిక చేయగా, నూతన పట్టణ కమిటీ సభ్యులుగా బెన్నీ స్వరూప, పుప్పాల సీతలను ఎన్నుకున్నారు. మహిళా సమస్యలపై నిరంతర పోరాటాలు: గంటి జీవనజ్యోతినూతన అధ్యక్షురాలు గంటి జీవనజ్యోతి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐద్వా ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.

ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి

దివ్యాంగులను సానుభూతితో కాకుండా
సమానత్వ దృక్పథంతో చూడాలి
మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

దివ్యాంగులకు నియో ఫ్లెి బోల్ట్ పవర్ వీల్‌చైర్ల పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే నవీన్ యాదవ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందని,దివ్యాంగులను సమాజంలో సానుభూతితో కాకుండా సమానత్వ దృక్పథంతో చూడాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.దివ్యాంగులకు చేయూత ఇచ్చే కార్యక్రమంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ మహమూద్ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో హ్యుందాయ్ మొబిస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన (యాక్సెసిబిలిటీ అండ్ ఫ్రీడమ్) కార్యక్రమంలో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, దివ్యాంగులు, వృద్ధులు , ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 90 మంది దివ్యాంగులకు నియో ఫ్లెి బోల్ట్ పవర్ వీల్‌చైర్లన్లు ఈసందర్భంగా హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది





అన్నారు. ప్రభుత్వంతో పాటు కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటిసేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మానవతా దృక్పథంతో కాకుండా సమానత్వ దృక్పథంతో చూడాలని మంత్రి అడ్డూరి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ చిన్న శ్రీశైలం యాదవ్, జాతీయ దివ్యాంగుల హక్కుల సంఘం అధ్యక్షులు తుడుం రాజేందర్, దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షఫీ అహ్మద్ ఖాన్, ప్రభాంజాన, సి ఎస్ ఆర్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పేకాటస్థావరంపై పోలీసుల మెరుపు దాడి

12మంది పట్టివేత, కేసు నమోదు
26వేల నగదు స్వాధీనంతో పాటు 11ఫోన్లు సీజ్
చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండల పరిధిలోని రేకొండ గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి మెరుపు దాడి నిర్వహించారు.నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు జరిపిన ఈ దాడిలో మొత్తం 12 మంది పేకాటరాయుళ్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 26వేల రూపాయల నగదుతోపాటు,జూదానికి ఉపయోగిస్తున్న 11 స్మార్ట్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్సై జగదీశ్వర్ హెచ్చరించారు.నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు వివరించారు. ఇంత పెద్ద పేకాట స్థావరాన్ని పసికట్టి, జూదరులను పట్టుకొని, ఫోన్లను సీజ్, కేసు నమోదు చేసిన చిగురుమామిడి పోలీసుల తీరును మండల ప్రజలు అభినందిస్తు, ఇంత పెద్ద సంఖ్య లో పేకాట రాయుళ్ల పట్టివేత మండలం ఇదే తొలి కేసుగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టి వేత...కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము మామిడాలపల్లి గ్రామ మానేరు పరిధి నుండి జక్కుల అనిల్ అనే ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ ఏపి ఐయు 6009 ట్రాక్టర్లో తరలిస్తుండగా, సమాచారమందుకొన్న పోలీసు లు ట్రాక్టర్ తో పాటు యజమాని నీ అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక ను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాధిత కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న వార్డు సభ్యులు

చిగురుమామిడి, ప్రభాత వార్త : చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన ఆరుగురు వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, కాశబోయిన రమేష్, పెసరు రాజాకృష్ణ, కావటి మంజుల, పెసరి ప్రమీల, మంతెన ప్రియాంక మానవతా దృక్పథంతో గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలకు తమకు తోచినంతలో సహాయం అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగా గత నాలుగు రోజుల కిందట మరణించిన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపి యాభై కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇప్పటి వరకు ఎనమిది బాధిత కుటుంబాలకు బియ్యాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. కార్యక్రమంలో పెసరి శ్రీనివాస్, కావటి అనిల్, మంతెన మహేందర్ లు పాల్గొన్నారు.



శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో వైభవంగా పల్లకి సేవ.. కషాయం వితరణ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ చింతకుంట చెరువు సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆషాఢ మాస శుక్ల పక్ష ద్వాదశి పర్వదినం, ఆదివారం పురస్కరించుకొని ఉషా ఛాయా సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హిందూ సంప్రదాయంలో సూర్య భగవానునికి ప్రీతిపాత్రమైన ఆదివారం నాడు స్వామివారిని ఆరాధించడం వల్ల ఆరోగ్యం, ఆయుష్షు, విజయం చేకూరుతాయని భక్తుల నమ్మకం.ఈ సందర్భంగా ఆలయంలో సూర్య భగవానునికి ప్రత్యేక పూజల అనంతరం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు స్వామివారికి భక్తిశ్రద్ధలతో ముడుపులు కట్టారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఉచితంగా అమృత నిర్గుండి కషాయాన్ని వితరణ చేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో దేవాలయ ట్రస్టు ఫౌండర్, ఛైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, డాక్టర్ ధనుంజయ్, సహాయ కోశాధికారి గోపి, స్వాతి, కోటగిరి శ్రీనివాస్, భారతాల రాజసాగర్, వేముల రాజేష్, హరీష్, యాంసాని శంకరయ్య, కొక్కు తిరుపతి, రేగొండ సత్యనారాయణ, మహేందర్, సంధ్యారాణి, అర్చకులు నరేష్, భక్తులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

మండలంలో ఇద్దరు అదృశ్యం.. కేసులు నమోదు





గొల్లపల్లి, ప్రభాతవార్త: కుమార్తె ఇంటికి వెళుతున్నానని చెప్పి ఓ వృద్ధురాలు, పనికి వెళుతున్నానని చెప్పి ఓ యువకుడు ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన ఘటనలు గొల్లపల్లి మండలంలో చోటుచేసు కున్నాయి. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని కోసనపల్లి (రంగదామునిపల్లి) గ్రామానికి చెందిన తమ్మల్ల లచ్చవ్వ (75) శనివారం ఉదయం కుమార్తె ఇంటికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అలాగే మల్లన్నపేట గ్రామానికి చెందిన బుర్ర శ్రీధర్ (28) పనికి వెళుతున్నానని చెప్పి శనివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లగా, సాయంత్రం వరకు తిరిగి రాలేదు.కుటుంబ సభ్యులు బంధువులు, బంధుమిత్రులు, పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలించినప్పటికీ ఇద్దరి ఆచూకీ లభించకపోవడంతో తమ్మల్ల లచ్చవ్వ కుమారుడు మల్లేశం, బుర్ర శ్రీధర్ తల్లి భాగ్యమ్మ వేర్వేరుగా గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రెండు మిస్సింగ్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.

పోగొట్టుకున్న బంగారం అప్పగింత

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్‌లో సీడీపీఓగా విధులు నిర్వహిస్తున్న సిగిరి శీలత ఇటీవల మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌కు షాపింగ్ నిమిత్తం వచ్చిన సందర్భంగా అనుకోకుండా 2.5 తులాల బంగారు మంగళసూత్రాన్ని రోడ్డుపై పోగొట్టుకున్నారు.ఈ విషయమై సమాచారం అందుకున్న కరీంనగర్ టూ టౌన్ పోలీసులు వెంటనే స్పందించి దర్యాప్తు ప్రారంభించారు. ఘటన జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిరంతర శ్రమతో 48 గంటల్లోనే పోగొట్టుకున్న 2.5 తులాల బంగారు మంగళసూత్రాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దానిని బాధితురాలు సిగిరి శ్రీలతకు అప్పగించారు.ఈ కేసు దర్యాప్తులో విశేష కృషి చేసిన క్రైమ్ టీం కానిస్టేబుళ్లు సాయికిరణ్, అజయ్ కుమార్లను టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి అభినందించారు.

చేయి చేయి కలుపుదాం.. సేవ చేయ కదులుదాం

గీతా విద్యాలయం పూర్వ విద్యార్థుల సంకల్పం
మిత్ర ఫౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలకు శ్రీకారం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త



చేయి చేయి కలుపుదాం సేవ చేయ కదులుదాం... ప్రజల కొరకే మనమంతా ప్రతి నిమిషం బ్రతుకుదాం.. అంటూ శ్రీ సరస్వతీ విద్యా పీఠం అనుబంధ గీత విద్యాలయం పూర్వ విద్యార్థులు "మిత్ర ఫౌండేషన్" పేరుతో సేవా సంస్థకు శ్రీకారం చుట్టారు. జగిత్యాల గీత విద్యాలయంలో విద్యనభ్యసించిన 1994..95 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన 53 మంది పూర్వ విద్యార్థులు వివిధ వృత్తుల్లో స్థిరపడి సమాజం కోసం ఏదైనా సేవ చేయాలి అనే సంకల్పంతో "మిత్ర ఫౌండేషన్" ను స్థాపించి గీతా విద్యాలయం లో తమకు విద్యాబుద్ధులు నేర్పి తమ ఉన్నతికి కారణమైన పూర్వ ఆచార్యుల సమక్షంలో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆదివారం స్థానిక గీతా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గీతా విద్యాలయం పూర్వ ప్రధాన ఆచార్యులు న్యాలమడుగు శంకరయ్య చేతులమీదుగా సంస్థ లోగోను, రాంబ్రహ్మం ఆచార్య చేతుల మీదుగా వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గీతా విద్యాలయంలో చదివి వివిధ రంగాలలో స్థిరపడ్డ విద్యార్థులు తాము పాఠశాలలో నేర్చుకున్న సంస్కారంతో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు."ఒక్కరి కోసం అందరూ.. అందరి కోసం ఒక్కరు" అనే భావనతో పనిచేస్తూ మిత్ర ఫౌండేషన్ సేవలను మరింత విస్తృత పరచాలని ఆకాంక్షించారు. మిత్ర ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా సమాజంలోని నిరుపేదలు, నిరాశ్రయులకు విద్య, వైద్య సహకారంతోపాటు కెరీర్ గైడెన్స్ లో తమ సంస్థ ద్వారా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానాచార్యులు న్యాలమడుగు శంకరయ్య, రాంబ్రహ్మం, ఎన్నమనేని అశోకరావు, కమలాకర్ రావు, లక్ష్మణరావు, మహిపాల్ రెడ్డి, శివకుమార్, శ్రీనివాసరావు, భగిని నివేదిత ఆవాసం కార్యదర్శి కవోష్ణ, మిత్ర ఫౌండేషన్ సభ్యులు వి. రామకృష్ణారెడ్డి, బి.సుమన్ రావు, గోపాల్ రెడ్డి, పాక శ్రీనివాస్, నక్కల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ స్కీం అమలు చేయాలని జనజాగరణ యాత్ర

కోరుట్ల, ప్రభాతవార్త :

ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలంటే సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ స్కీంను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన జనజాగరణ యాత్రలో టీజీయూఎస్ (తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం) జగిత్యాల జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆదివారం కోరుట్ల జూనియర్ కళాశాల గ్రౌండ్ నుంచి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయం వరకు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీలో టీజీయూఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు పాల్గొని సంఘీభావం తెలిపారు. రాష్ట్ర కన్వీనర్ సీతప్రజ్ఞ ఆధ్వర్యంలో జరిగిన ఈ యాత్రలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యదర్శి ప్రభుకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో చరవాణి ద్వారా స్పందించిన ఆయన, సీపీఎస్ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ అంశాన్ని పార్టీ దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు



చేసి పాత పెన్షన్ స్కీంను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతానని, ఈ సమస్యను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీయూఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్, రిటైర్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, సాయిరెడ్డి, కోగేల కృష్ణ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్, శివరామకృష్ణ, సర్వ సతీష్, మ్యాన పవన్, సాయి కుమార్, సుమలత, భవాని, వందన, రాధ, సంధ్య, శ్వేత, రజిని, ఉదయరూప తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయ నిర్మాణానికి, భూ పరిరక్షణకు కృషి చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో పరిరక్షణ గడి బురుజులు స్థలాలు అక్రమానికి గురవుతున్న సందర్భంగా స్థలాన్ని కాపాడానికి, మైసమ్మ తల్లి దేవాలయం నిర్మాణం కొరకు భారతీయ జనతా పార్టీ కంకణ బద్ధులై ఉన్నట్లు ఆలయ నిర్మాణానికి కృషి చేయాలని బిజెపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు కోరుట్ల పట్టణంలోని గడిబుజుల స్థలాన్ని పరిశీలించిన కోరుట్ల పట్టణ శాఖ వి.ఎల్.టీ వియాల్టీ నెంబర్ ని రద్దుచేసి అక్కడి స్థలాన్ని కోరుట్ల పట్టణ ప్రజలకు చెందెలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంతో పురాతనమైన సాంప్రదాయపకారంగా హిందూ ధర్మ బద్ధంగా పూజల అందుకుంటున్న మైసమ్మ తల్లి గుడి నిర్మాణం చేయాలన్నారు. మైసమ్మ విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టి పసుపు కుంకుమతో అమ్మవారికి అభిషేకం పూజలు చేపట్టారు. అనంతరం బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో,, ఆర్డిఓ లకు విన్నపం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎండోమెంట్ కన్వీనర్ మాడవేనీ నరేష్, కో కన్వీనర్ గోపికృష్ణ పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, కోరుట్ల మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తిరుమల వాస్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్లపల్లి సాగర్, మ్యాకల గణేష్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ధమ్మ సంతోష్ రెడ్డి, సోషల్ మీడియా బిజెపి ఇన్చార్జి ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు

ఘనంగా ఆషాడ బోనాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



శాలివాహన యువజన సంఘం కోరుట్ల ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.సంఘానికి చెందిన ప్రతి మహిళ సంప్రదాయ బద్ధంగా కుమ్మరి కుండతో బోనం సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. భక్తుల భక్తి శ్రద్ధలతో, డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యా సాలతో బోనాల వేడుకలు ఎంతో వైభవంగా సాగాయి. ఈ కార్య క్రమంలో సంఘం అధ్యక్షుడు చిలువేరి మనోజ్ కుమార్, ఉపాధ్యక్షుడు దుంపేట అంజయ్య, కార్యదర్శి మారుపాక శ్రీనివాస్, క్యాషియర్ మామిడ పెల్లి రాజేష్, సభ్యులు మామిడిపెల్లి రమేష్, రాజారపు లక్ష్మీరాజం, కేలేటి శంకర్, మామిడిపెల్లి లింగన్న, మామిడిపెల్లి జలేందర్, మారుపాక ఆనంద్, మారుపాక గంగరాజం, చిలువేరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష ఫలితాల్లో 577 ర్యాంకు సాధించిన కోరుట్ల విద్యార్థినీ శ్రీనుత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :





కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీ శివ మార్కండేయ కోటినవదుర్గ దేవాలయ ప్రధాన అర్చకులు దేగామ ప్రదీప్ శర్మ లక్ష్మీ శరణ్య దంపతుల కుమార్తె దేగామ శ్రీనుత ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో 577 మార్కులు సాధించి ఆల్ ఇండియా 19537 ర్యాంకు, ఈడబ్ల్యూఎస్ కోటాలో 2251 ర్యాంకు సాధించింది. శ్రీనుత పదవ తరగతి వరకు స్థానిక అక్షర హైస్కూల్ కోరుట్ల లో చదివి ఇంటర్మీడియట్ హైదరాబాద్ లోని నారాయణ కాలేజీలో చదివి నీట్ లో ర్యాంక్ సాధించడంతో కోరుట్ల పట్టణానికి చెందిన పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, శ్రీ శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయ చైర్మన్ జిల్లా ధనుంజయ్ లు శ్రీనుతను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కోశాధికారి అందె రాజ్ కుమార్, అర్చకులు ప్రదీప్ శర్మ, శ్రీధర్ శర్మ, ఆలయ కమిటీ డైరెక్టర్ ఆడెపు నరేష్ కుమార్, పద్మశాలి యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు బండి సురేష్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్, కార్యవర్గ సభ్యులు గాజెంగి మనీష్ తదితరులు పాల్గొన్నారు.

దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగం చిరస్మరణీయం

– బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గోపినవేని రమేష్ యాదవ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) మెట్‌పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పాత బస్టాండ్ వద్ద దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన అమర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి, రెండు నిమిషాల మోనం పాటించి వీరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు గోపినవేని రమేష్ యాదవ్ మాట్లాడుతూ, 1999లో కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ సైన్యంపై భారత సైన్యం సాధించిన చారిత్రాత్మక విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటామని తెలిపారు. మాతృభూమి సార్వభౌమత్వాన్ని కాపా డేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన భారత సైనికుల వీరత్వం, త్యాగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు కలికోట శ్రీకాంత్, బత్తుల జగదీష్, పాస్‌కంటి శ్రీను, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గుండెవేని శేఖర్, సంబోజి వివేక్, ఆరేటి పవన్, పసునూరి చారీ, నవీన్, లోకిని గణేష్, లోకిని సంజీవ్, మారంపల్లి సదానందం, బండి మణిదీప్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



కార్గిల్ విజయ్ దివాస్...

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రం లో కార్గిల్ అమరవీరులకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘన నివాళులర్పించారు. ఆనాటి కార్గిల్ యుద్ధం లో సైనికుల ధైర్య సాహసలను, యుద్ధంలో మరణించిన వీర సైనికుల కు త్యాగాలను స్మరించుకుంటూ మోనం పాటించారు. సరిహద్దుల్లో సైనికుల పోరాటాల వల్లే దేశం సుభిక్షంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

కార్గిల్ అమరవీరులకు నివాళులు అర్పించిన బీజేపీ పట్టణ శాఖ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



1999లో లడఖ్‌లోని ఉత్తర కార్గిల్ జిల్లా పర్వత శిఖరాలపై పాకిస్తానీ దళాలు ఆక్రమించిన స్థానాల నుండి వారిని తరిమికొట్టి, కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్‌పై భారతదేశం సాధించిన విజయాన్ని పురస్క రించుకుని, భారతదేశంలో ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటారు. భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో కార్గిల్లో అమరులైన జవాన్లకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధార్మిక జిల్లా కన్వీనర్ మాడవేని నరేష్,పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, మ్యాకల గణేష్, గాందే నవీన్, ఉపాధ్యక్షులు రాధారపు సత్యనారాయణ, ఓం ప్రకాష్, కార్యదర్శి బాల్క ప్రేమ్ సాగర్, సీనియర్ నాయకులు పోతుగంటి శ్రీనివాస్, ఉరుమాండ్ల బ్రమ్మం, యువ మోర్చా అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, మిట్టపెల్లి వెంకటసాయి, ఐ టి సెల్ ఇంచార్జ్ రాగంశెట్టి సాయి కృష్ణ, కొక్కుల బలరాం పాల్గొన్నారు.

మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి

కోరుట్ల, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి 136వ మన్ మన్ కి బాత్ కార్యక్రమాన్ని కోరుట్ల పట్టణంలో రైతులతో కలిసి వీక్షించారు. ప్రధాన మంత్రి చెప్పిన మాటలను విని రైతులతో కలిసి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, కిసాన్‌స్వర్చా రాష్ట్ర నాయకులు కోడిపల్లి గోపాల్ రెడ్డి గారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు మల్లేష్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్ తిరుమల వాసు, జిల్లా ఉపాధ్యక్షులు తుకారాం గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు విజయ్, బిజెపి నాయకులు రైతులు పాల్గొన్నారు

ఇంటర్నల్ పరీక్షల్లో విజేతలకు సన్మానం

ఉన్నత ఉద్యోగాలే లక్ష్యంగా ముందుకు సాగాలి

మిర్యాల రాజిరెడ్డి

ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని యాజమాన్యానికి విజ్ఞప్తి

గోదావరిఖని,ప్రభాత వార్త:





సింగరేణిలో నిర్వహించిన ఇంటర్నల్ నియామక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి జూనియర్ టెక్నికల్ ఇన్స్పెక్టర్, కెమిస్ట్ పోస్టులకు ఎంపికైన ఉద్యోగులను టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. గోదావరిఖనిలోని సంఘం కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి శాలువాలు కప్పి అభినందించారు.జీడీకే-1 ఇంక్లైన్‌లో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జక్కుల రమేష్, జీడీకే-11 ఇంక్లైన్‌కు చెందిన గోనెల నరసింహులు, సర్వే మజ్దూర్‌గా విధులు నిర్వహిస్తున్న వేముల శ్రీకాంత్‌లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ, సింగరేణిలో ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు ఇంటర్నల్ పరీక్షలకు సన్నద్ధమై ఉన్నత ఉద్యోగాలను సాధించాలని సూచించారు. ఇటీవల ఎంపికైన ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది ఉద్యోగులు తమ ప్రతిభను చాటుకోవాలని అన్నారు.సంస్థలో క్లరికల్‌తో పాటు ఇతర విభాగాల్లో ఖాళీగా ఉన్న ఇంటర్నల్ పోస్టులను త్వరగా ప్రకటించి అర్హులైన ఉద్యోగులతో భర్తీ చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఉద్యోగులకు పదోన్నతి అవకాశాలు పెరగడం సంస్థ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, కేంద్ర కోశాధికారి చెల్పూరి సతీష్, ఎం.డి. సలీం, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ చిల్లర రాజకీయాలను, అసత్య ప్రచారాలను తిప్పికొడతాం

బోయిన్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సువీన్ యాదవ్

బోయిన్‌పల్లి,(ప్రభాతవార్త)



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో జరుగుతున్న ప్రజా సంక్షేమాన్ని, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధిని, నియోజ కవర్గ వ్యాప్తంగా వస్తున్న పేరును చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆయన వర్గీయులు అభూతకల్పనలతో, అసత్య ఆరోపణలతో మీడియా ముందుకు వస్తున్నారు.పదవి పోయినా ఇంకా అధికార గర్వం, అహంకారం తగ్గని బీఆర్ఎస్ గ్రామాల్లో వైషమ్యాలు పెంచేందుకు కుట్రలు పన్నుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా నిత్యం అసత్యాలు ప్రచారం చేస్తూ, ప్రజలను రెచ్చగొట్టేలా పోస్టులు పెడుతూ మళ్లీ శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే ఊరుకునేది లేదు.మా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రజాస్వామ్యబద్ధంగా, నిష్పక్షపాతంగా పాలన అందిస్తున్నారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవడానికి వీల్లేదు. ప్రతి చిన్న విషయానికి కాంగ్రెస్ కార్యకర్తలపై రౌడీయిజం, గుండాగిరి అని ముద్ర వేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు తమ చౌకబారు ప్రచారాలు, దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి, ఇలాంటి విమర్శలతో ప్రజలను మభ్యపెట్టలేరని స్పష్టం చేస్తు పేర్కొన్నారు.

రైతు సమస్యలపై నేడు 'గులాబీ' సమరం

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:



రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భారత రాష్ట్ర సమితి క్షేత్రస్థాయి పోరాటానికి సిద్ధమైంది. ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం ఉదయం 10:00 గంటలకు పెద్దపల్లి కలెక్టరేట్ ముట్టడితో పాటు భారీ రైతు ధర్నా చేపట్టనున్నట్లు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిలుపుమేరకు మండలంలోని బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని మండల మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.ఈ ముట్టడి పోరాటానికి రైతుల ఆశయ సాధనకు అనుగుణంగా, రైతాంగ హక్కుల పరిరక్షణ కోసం సమరభేరి మోగిస్తామని, ప్రభుత్వ నిరక్ష్య వైఖరిపై కలెక్టరేట్ వేదికగా నిలదీస్తామని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాలు తీర్చేవరకు బీఆర్ఎస్ పార్టీ విశ్రమించదని సోమవారం నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేసేందుకు మండలంలోని, పార్టీ శ్రేణులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

పొరండ్లలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసిన జిల్లా వైద్యాధికారులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొరండ్ల గ్రామంలో విష జ్వరాలు వ్యాపిస్తుం డటంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆదివారం రోజున జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుజాత,డిప్యూటీ డీహెచ్ఎంఓ ఎన్.శ్రీనివాస్, కల్లెడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య,డాక్టర్ పి.అర్చనల ఆధ్వర్యంలో వైద్య బృందాలు గ్రామంలో విస్తృతంగా పర్యటించాయి.ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ తిరిగి జ్వరం బారిన పడిన బాధితులను గుర్తించి తక్షణ వైద్య సేవలు అందజేశారు.అలాగే స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి,గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే నిరక్ష్యం చేయకుండా ఆరోగ్య శిబిరాన్ని సంప్రదించాలని సూచించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తాగునీటిని కాచి చల్లార్చి తాగాలని,దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,ఆసుపత్రి వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించినట్లు బీఆర్ఎస్ మండల నాయకుడు కాశవేణి మహేష్ యాదవ్ తెలిపారు. కోనరావుపేట మండలం సుద్దాలలో విద్యను అభ్యసించి ఇటీవల గుండెపోటుతో మరణించిన 200708 పదో తరగతి మిత్రుడైనా వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి గ్రామానికి చెందిన చిలువేరి శివకుమార్ కుటుంబానికి రూ. 25 వేల నగదును అందజేశామన్నారు. స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలుస్తామని మహేష్ తెలిపారు. ఆయన వెంట స్నేహితులు ఉన్నారు.

నర్సింగాపూర్‌లో సాయి స్వస్థ్ ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



సద్గురు మధుసూధన్ సాయి జన్మదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామంలో సాయి స్వస్థ్య అర్జెంట్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగరాజు,డాక్టర్ నివేదిత,డాక్టర్ స్మరన్ లు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 73 మందికి బిపి,షుగర్ పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుక్కునూరి వంశీ,కోటగిరి శ్రీనివాస్,జేశెట్టి రాజశేఖర్ తో పాటు హాస్పిటల్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

దంచి కొట్టిన వాన

వేములవాడ రూరల్ : ప్రభాతవార్త

వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో కురిసిన భారీ వర్షం రైతుల ముఖాల్లో ఆనందం వెల్లువెరిసింది గత కొంతకాలంగా వర్షం కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలకు తాజా వర్షం ఊరటం ఇచ్చింది పొలాల్లోకి మీరు చేరడంతో సాగు పనులు మరింత వేగం పుంజుకున్నాయి మండలంలోని పలు ప్రాంతాల్లో రైతులు ఇప్పటికే పొలం పనుల్లో నిమగ్నమయ్యారు వర్షం సమృద్ధిగా కురవడంతో భూమిలో హేమ పెరిగి పంటల సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి ముఖ్యముగా వరి పత్తి తదితల పంటల సాగుపై రైతుల్లో ఆశలు చిగురించాయి వర్ష భావ పరిస్థితుల్లో ఆందోళన చెందిన రైతులకు తాజా వర్షాలు కొంత ఉపశమనం కలిగించాయి ఇదేవిధంగా సమయాను కూలంగా వర్షాలు కురిస్తే పంటలు ఆశాజనకంగా వండే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు

బీజేపీలో భారీ చేరికలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం రోజున ఎస్సీ కాలనీలో బీఎస్పీ పార్టీకి చెందిన మామిడిపల్లి చంద్రశేఖర్ తదితరులు భారతీయ జనతా పార్టీలో భారీ ఎత్తున చేరారు.ఈ చేరిక కార్యక్రమం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జూలపల్లి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్,బీజేపీ రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబసు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బొజ్జ సంపత్,బడుగు శ్రీనివాస్,భూత్ గ్రామ బీజేపీ నాయకులు సంకేండ్ల నరసయ్య,కొక్కుల భద్రయ్య,వడ్నాల శేఖర్,గూడూరి నరేష్,సంపత్,నరేందర్ తదితరులు అలాగే పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివృద్ధి,సంక్షేమ పాలనపై విశ్వాసంతో ప్రజలు బీజేపీ వైపు అడుగులు వేస్తున్నారు.గ్రామ గ్రామాన కమలం వికసించే దిశగా ఈ చేరికలు మరో నిదర్శనం.



ఓదెలలో బీజేపీ బిఎల్ఎ2, టోలి బృందాల సమావేశం

ఎస్ఐఆర్ ప్రక్రియపై నాయకులు దిశానిర్దేశం

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ అధ్యక్షతన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు సంబంధించిన బీజేపీ బిఎల్ఎ2, టోలి బృందాలకు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎస్ఐఆర్ జోనల్ ఇన్‌చార్జ్ అంథోని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, బిఎల్ఎ2, టోలి టీమ్ సభ్యులకు ఎస్ఐఆర్ ప్రక్రియ, బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పిస్తూ దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంజీ నాయక్, బిఎల్ఎ 1 బెజ్జంకి దిలీప్, మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్, తీర్దాల కుమారస్వామి, మండల ఉపాధ్యక్షుడు రామినేని రాజేంద్రప్రసాద్, మండల కార్యదర్శి కొత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వివిధ బూత్ అధ్యక్షులు, బిఎల్ఎ2 సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగిత్యాల వైద్యులకు ఎక్సలెన్స్ అవార్డ్స్

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త..

హైదరాబాద్ లోని సోమాజిగూడ ది పార్క్ హోటల్ లో జరిగిన తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ లో జగిత్యాల కు చెందిన వైద్యులు స్త్రీ ల వైద్యనిపుణులు డా. మోర రోజా, జి.లత, పిల్లల వైద్య నిపుణులు డా. మోర సుమన్, దంత వైద్య నిపుణులు డా. ప్రవీణ్ చం ద్రడా. గూడూరి హేమంత్ లకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాసన సభ్యులు టి. హరీష్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ, హరీష్ రావు లు మాట్లాడుతూ.....ప్రజలు మొక్కేది ఇద్దరికే, ఒకటి దేవుడికి, రెండోది వైద్యుడికి.. ప్రాణం పోసేది ఆ దేవుడైనా, అత్యవసర పరిస్థితుల్లో తిరిగి పునర్జన్మను ఇచ్చేది వైద్యుడే. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని భయపెట్టిన సమయంలో దేవుళ్లు కనిపించలేదు కానీ, పీపీఈ కిట్లలో ఉన్న వైద్యులు మాత్రం దేవుళ్ల ప్రతినిధులుగా కనిపించి ప్రజల ప్రాణాలు కాపాడారు. వారి సేవలను ప్రపంచం ఎన్నటికీ మరిచిపోదు.ఎంతో మంది వైద్యులు ప్రైవేటులో వచ్చే మంచి జీతాలను వదులుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందిస్తున్నారు, అలాగే ప్రైవేటులో ఉన్నవారు కూడా నామమాత్రపు ఫీజులతో సేవలు చేస్తున్నారు. ఉద్యోగం





వేరు, వృత్తి వేరు.. డాక్టర్ అనేది ఒక ప్రొఫెషన్, ఇందులో లాభనష్టాలు చూడకుండా సేవలు అందించాలని అన్నారు. ఈ అవార్డు ల పట్ల జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల ఐ ఎం ఏ కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ పాత్రి కేయులు టి. వి. సూర్యం, కళాశ్రీ అధినేత గుండేటి రాజు అభినందలు తెలిపారు.

దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఆగస్టు 21న దళితుల హక్కులపై సమావేశం

ఎంహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైసా ఉపేందర్





జగిత్యాల టౌన్, ప్రభాత వార్త: ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎంహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైసా ఉపేందర్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణ ప్రెస్‌క్లబ్‌లో మాదిగ రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఎంహెచ్‌పీఎస్ అధ్యక్షుడిగా బొమ్మన తిరుపతిని నియమిస్తున్నట్లు రాష్ట్ర నాయకులు ప్రకటించారు.ఈ సందర్భంగా ఎంహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైసా ఉపేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు దళితులకు రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిందని విమర్శించారు. అలాగే నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని ప్రకటించినా, ఇప్పటివరకు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 21న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించి, దళితుల హక్కులు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలుపై కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలైన నేపథ్యంలో వెంటనే ఎస్సీ కార్పొరేషన్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మాదిగలకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన చైర్మన్, మాలలకు మాల సామాజిక వర్గానికి చెందిన చైర్మన్‌ను నియమించాలని, అలాగే ఉపకులాలకు ప్రత్యేక ఉపకుల కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి సముచిత ప్రాధాన్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. దళితుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని మాదిగ రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపిహెచ్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకె ప్రభాకర్, దొనకొండ శ్రీనివాస్, పిట్ల వెంకన్న, గుజ్జెరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బొద్దింకల స్ఫూర్తి కొత్త రాజకీయాలకు నాంది.

సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా బొద్దింకల అసాధారణ విజయం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ న్యాయవాది హరి అశోక్ కుమార్ అన్నారు.ఆదివారం అసోసియేషన్ కార్యాలయంల లో ఆయన విలేకరుల తో మాట్లాడారు.నీట్ ను రద్దు చేసి ఆయా రాష్ట్రాలే ప్రవేశ పరీక్షలు నిర్వహించికునేందుకు అవకాశం కల్పించాలని, విద్యావ్యవస్థ ను ప్రక్షాళన చేయాలన్నారు. బొద్దింకల స్ఫూర్తి తో వృద్ధుల సమస్యలు పరిష్కారం, సంక్షేమము కోసం, సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు, తదితర సమస్యల సాధన కు తాబేలు ఉద్యమం చేపట్టాల రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లాల నుంచి అసోషన్లు కోరుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాతం, ఉపాధ్యక్షులు ఎం. డి. యాకూబ్, వెల్ముల ప్రకాష్ రావు, మానాల కిషన్, పబ్బా శివానందం, రాజేశ్వర్, సత్యనారాయణ, కండ్లే గంగాదర్, కరుణ, విజయ లక్ష్మి, పాల్గొన్నారు.



కార్గిల్ విజయ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత్ సురక్ష సమితి నివాళి



జగిత్యాల టౌన్, ప్రభాత వార్త.. కార్గిల్ విజయ దివస్ సందర్భంగా ఆదివారం భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సమితి నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ సీ స్ రాజు మాట్లాడుతూ 1999 కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. దేశసార్వభౌమత్వాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి భారతీయుడు ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి సభ్యులు పాల్గొని అమరవీరులకు రెండు నిమిషాల మోనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేముల పోచామల్లు,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, వేముల దేవరజం, గంద్ర ప్రవీణ్ రావు,ఎండీ ఖుర్షీద్, ఎండీ శేమియుద్దిన, బొందుకూరి శ్రీనివాస్, సత్తి గౌడ్, కొక్కల ఆంజనేయులు, శిల గంగారాం, గదసు భూమయ్య, తునికి అంజన్న, శ్రీరాములు, సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు..



దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగం చిరస్మరణీయం

- బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గోపినవేని రమేష్ యాదవ్



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) మెట్‌పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పాత బస్టాండ్ వద్ద దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన అమర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, రెండు నిమిషాల మోనం పాటించి వీరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు గోపినవేని రమేష్ యాదవ్ మాట్లాడుతూ, 1999లో కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ సైన్యంపై భారత సైన్యం సాధించిన చారిత్రాత్మక విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటామని తెలిపారు. మాతృభూమి సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన భారత సైనికుల వీరత్వం, త్యాగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి త్యాగాన్ని ఎప్పటికీ మరువబోమని, దేశభక్తిని యువతలో పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు కలికోట శ్రీకాంత్, బత్తుల జగదీష్, పాస్‌కంటి శ్రీను, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గుండెవేని శేఖర్, సంబోజి వివేక్, ఆరేటి పవన్, పసునూరి చారీ, నవీన్, లోకిని గణేష్, లోకిని సంజీవ్, మారంపల్లి సదానందం, బండి మణిదీప్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాలా జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలోని నవదుర్గ నగర్ కాలనీ వాసులు వారి ఆధ్వర్యంలో ఆషాడ మాస సందర్భంగా నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో స్థానిక నవదుర్గ కాలనీవాసులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.ఈరోజు జగిత్యాల పట్టణంలోని గోవింద పల్లె కాలనీ వాసులు వారి ఆధ్వర్యంలో ఆషాడ మాస సందర్భంగా నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు మరియు మాజీ జెడ్పి చైర్మన్ దావా వసంత సురేష్, జగిత్యాల నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ భోగ శ్రావణి మరియు స్థానిక కౌన్సిలర్ కోరుకంటి రాము మరియు ముఖ్య నేతలు పాల్గొన్నారు.



ఉపాధి హామీ సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

సిపిఐ నాయకులుసిరిసిల్ల అర్బన్ ప్రభాత వార

్:రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కార్మిక భవన్, సుభాష్‌నగర్‌లో ఆదివారం పత్రికా మిత్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి గుంటి వేణు, సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సోమ నాగరాజు మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి, కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉపాధి హామీ సిబ్బందికి గత మూడు నెలలుగా వేతనాలు అందకపోవడం పట్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన 12,000 మంది ఉపాధి సిబ్బందికి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతి నెలా 10వ తేదీలోగా ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమ అయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రభుత్వం నిరక్ష ్యం చేస్తూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.ఉపాధి హామీ పథకం అమలు కోసం రాష్ట్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు సుమారు 12,000 మంది వరకు పనిచేస్తున్నారని తెలిపారు. గ్రౌండ్ లెవెల్‌లో పనులను గుర్తించి లక్ష ్యం చేరేలా వీరు కృషి చేస్తారని



చెప్పారు. క్షేత్రస్థాయిలో కూలీలకు పనులు కల్పించడం, మస్తాలలో పేర్లు నమోదు చేయడం, పని ప్రదేశంలో ఫోటోలు తీయడం, కొలతలు తీసుకోవడం, కూలీల వివరాలు ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో 77 వేల మంది ఉపాధి హామీ కార్మికులతో పాటు అనేకమంది ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బంది సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయిలను విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉపాధి హామీ సిబ్బందిని, కార్మికులను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

ఉపాధి హామీ సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

సిపిఐ నాయకులు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కార్మిక భవన్, సుభాష్‌నగర్‌లో ఆదివారం పత్రికా మిత్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి గుంటి వేణు, సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సోమ నాగరాజు మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి, కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉపాధి హామీ సిబ్బందికి గత మూడు నెలలుగా వేతనాలు అందకపోవడం పట్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన 12,000 మంది ఉపాధి సిబ్బందికి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతి నెలా 10వ తేదీలోగా ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమ అయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రభుత్వం నిరక్ష ్యం చేస్తూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.ఉపాధి హామీ పథకం అమలు కోసం రాష్ట్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు



సుమారు 12,000 మంది వరకు పనిచేస్తున్నారని తెలిపారు. గ్రౌండ్ లెవెల్‌లో పనులను గుర్తించి లక్ష ్యం చేరేలా వీరు కృషి చేస్తారని చెప్పారు. క్షేత్రస్థాయిలో కూలీలకు పనులు కల్పించడం, మస్తాలలో పేర్లు నమోదు చేయడం, పని ప్రదేశంలో ఫోటోలు తీయడం, కొలతలు తీసుకోవడం, కూలీల వివరాలు ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో 77 వేల మంది ఉపాధి హామీ కార్మికులతో పాటు అనేకమంది ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బంది సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయిలను విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉపాధి హామీ సిబ్బందిని, కార్మికులను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ , స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజారెడ్డి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఫీజు బకాయి, బిజెపి లడాయి గోడపత్రాలను జిల్లా బి జె వై ఎం అధ్యక్షుడు రాజిరెడ్డి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విడుదల చేయాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ , స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటున్న విధానాన్ని నిరసిస్తూ, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాబోయే రోజుల్లో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు . విద్యార్థులు, యువత తమ సమస్యలపై గళమెత్తడానికి మిస్డ్ కాల్ నంబర్ ద్వారా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి జె వై ఎం నాయకులు జింక అనిల్, రాజ్ కుమార్, పెద్దూరి పరశురాం గౌడ్, కోడం శివప్రసాద్, నరేష్, జితేందర్ రెడ్డి, భాస్కర్, కోల ఆంజనేయులు, అరవింద్, యశ్వంత్, జనార్ధన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు .



గంగాధర క్షేత్రంలో ఆషాడమాస వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని శాకాంబరి అవతారంలో అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు.పెద్ద ఎత్తున మహిళలు భక్తులు ఆలయంలోకి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ రకాల కూరగాయలతో,వివిధ రకాల పండ్లతో,అమ్మవారి అలంకరణ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ప్రముఖ పురోహితులు,మూగు నాగరాజు శర్మ,నరసయ్య పంతులు,తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

ఆయా గ్రామాల్లో ఘనంగా పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రంతో పాటు సోమారంపేట, తాళ్లపెల్లి గ్రామాలలోఆదివారం గ్రామ దేవత పోచమ్మ తల్లికి మహిళలు బోనాలు సమర్పించారు.ఉదయాన్నే మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను అలంకరించి ఊరేగింపుగా ఆలయాలకు చేరుకున్నారు.పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.గ్రామ ప్రజలకు సుఖసంతోషాలు,పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఆలయాల వద్ద భక్తులతో సందడి నెలకొంది.

కాంగ్రెస్ పార్టీనీ మరింత బలోపేతం చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు అన్నారు. ఆదివారం పట్టణంలో బూత్ స్థాయి 17, 18, 19 వార్డులో కార్యకర్తల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీనీ బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని, మనం అందరం కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేట్టుగా పనిచేయాలని సూచించారు, పేదలకు ఎన్నో పథకాలను వర్తింపజేసేలా కాంగ్రెస్ పార్టీ పథకాలను అందింప చేస్తుందని తెలిపారు, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీని ప్రధాని కావాలి అనే నినాదంతో ముందుకెళ్లాలని తెలిపారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కేటీఆర్ బతుకమ్మ చీరలు 350 కోట్లు పద్మశాలీలకు బకాయి పెట్టిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 350 కోట్లు బకాయిలు చెల్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదీ అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బొడ్డుల శ్రీనివాస్,లింగంపల్లి గంగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చందు, కాంగ్రెస్ నాయకులు సాయి ,భూమేష్ ,రమేష్ ,మార్గం లక్ష్మణ్ ,రాపల్లి కళ్యాణ్, కోడం నాగభూషణం , నరసయ్య ,గంగాధర్, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

వాహనదారులు భద్రత పాటించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని ఆయా గ్రామాల వాహనదారులు తప్పనిసరిగా రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని ఎస్సై అశోక్ సూచించారు.ఆదివారం పెద్ద లింగాపూర్ గ్రామంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వాహనదారుడిని ఎస్సై అశోక్ పూలతో అభినందించారు.అనంతరం మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్ వినియోగించరాదన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.రహదారి భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు.వాహనదారులు తమతోపాటు ఇతరుల ప్రాణాల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రయాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణా రెడ్డి,కానిస్టేబుల్ కొమురయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పోరాటం

-నెల రోజుల దీక్షకు సంఘీభావం

-జగిత్యాలలో క్యాండిల్ లైట్ ర్యాలీ

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

నీట్ పరీక్షకు సంబంధించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు సంఘీభావం ప్రకటిస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో శనివారం క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థులకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా గాజంగి నందయ్య మాట్లాడుతూ, నీట్ విద్యార్థులు గత నెల రోజులుగా కొనసాగిస్తున్న ఆందోళనకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించిందన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు అండగా నిలవాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులు సహా జాతీయ నాయకత్వం ప్రధాని నివాసం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేతలకు పోలీసుల అడ్డంకులు ఎదురైనా, గాయాలు అయినప్పటికీ విద్యార్థుల భవిష్యత్తు కోసం వెనుకడుగు వేయకుండా పోరాటాన్ని కొనసాగించడం అభినందనీయమని అన్నారు.



విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి వెంటే ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పాల్గొన్న నాయకులు పలువురు వారి వారి అభిప్రాయాలు చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని క్యాండిళ్లు వెలిగించి నీట్ విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమం లో టిపిసిసి సెక్రటరీ బండ శంకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, సేవాదల్ కార్యదర్శి బోగోజి ముఖేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

పోరండ్లలో విషజ్వరాల బాధిత కుటుంబాల పరామర్శ

మృతుల కుటుంబాలకు 10 లక్షల పరిహారం ఇవ్వాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి డిమాండ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో విషజ్వరాల ధాటికి చిన్నారులు మృతి చెందిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.మరణించిన చిన్నారుల సోదరులు జగిత్యాల పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో చికిత్స పొందుతుండగా,ఆయన ఆసుపత్రిని సందర్శించి బాధితులను,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్న ఆయన,



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిల్లలకు మెరుగైన ప్రత్యేక వైద్యం అందించాలని సూచించారు.అనంతరం ఆయన పోరండ్ల గ్రామంలో నిర్వహించిన అత్యవసర వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ప్రస్తుతం గ్రామంలో దాదాపు 20 మంది చిన్నారులు విషజ్వరాలతో బాధపడుతున్నారని, ముందస్తు జాగ్రత్తగా తాగునీటి శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించినట్లు వైద్యులు ఈ సందర్భంగా ఆయనకు వివరించారు.ఈ వాతావరణ పరిస్థితుల్లో వ్యాధులు వ్యాపించకుండా గ్రామాల్లో శానిటేషన్ పనులను తీవ్రతరం చేయాలని,అలాగే పాఠశాలలోని మిగతా విద్యార్థులందరికీ వెంటనే పూర్తిస్థాయి వైద్య పరీక్షలు నిర్వహించాలని జీవన్ రెడ్డి కోరారు. విషజ్వరాల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే స్పందించి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావుతో పాటు పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,గంగారెడ్డి, రాధాకిషన్,సతీష్, రాము,విష్ణు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంపై విశ్వాసం..

-ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల విశ్వాసాన్ని చూరగొంటున్నాయని అదే నమ్మకంతో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరుతున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిప్పాయిపల్లి, నల్లగొండ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. తిప్పాయిపల్లి ఉప సర్పంచ్ సంగ అరవింద్, మాజీ సర్పంచ్ బొడ్డు సోలామన్, వార్డు సభ్యులు సురేష్, కళ్యాణ్, గొట్ల పుష్పల, బొక్కెన శిరీష, నల్లగొండ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గంగుల తిరుపతి యాదవ్, వార్డు సభ్యులు భూదమ్మ, మల్లమ్మ, గంగయ్య, మమత సుమారు 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, రైతు, యువత, మహిళల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరగడంతో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోగూరి భూషణ్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, మాజీ కేడీసీసీబీ డైరెక్టర్ గుడి మల్లిఖార్జున్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, సర్పంచ్ మ్యాకల మాళవిక శ్రీకాంత్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కడారి మల్లేశం, సర్పంచ్ల గడ్డం జీవన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, శేఖర్ రెడ్డి, నర్సయ్య, గంగుల శ్రీనివాస్ రెడ్డి, నవీన్, తిరుపతి రెడ్డి, మ్యాకల మల్లేశం, అర్షనపల్లి సాయి, కిషన్ రెడ్డి, అజయ్, సునీల్ రెడ్డి, రమణ రెడ్డి, రాజమల్లు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లలితమ్మ ను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు,స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల రమణ తల్లి లలితమ్మ ఇటీవల ప్రమాదవశాత్తూ గాయపడి



చేయి ఫ్రాక్చర్ కాగా వారినీ ఇంటికి వెళ్లి పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల వార్త

జగిత్యాల పట్టణ మేర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ మేర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ బోగ శ్రావణి ముఖ్య అతిథులుగా హాజరై



ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొంటూ, ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో మేర సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లి బోనాలు

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని గోవిందపల్లె కాలనీవాసుల ఆధ్వర్యంలో ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేశ్, బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ భోగ శ్రావణి, వార్డు కౌన్సిలర్ కోరుకంటి రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందపల్లె కాలనీవాసులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు సంప్రదాయ పంటలతో పాటు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానాలను మార్చుకోవడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకుని మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఉన్న రైతు వేదికలలో సోమవారం, మంగళవారం, బుధవారం మూడు రోజుల పాటు ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ మేళాల్లో రైతులకు వివిధ రకాల ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను అందుబాటులో ఉంచడంతో పాటు ఆయా పంటల సాగు విధానం, విత్తనాల ఎంపిక, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, తెగుళ్ల నివారణ వంటి అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా చిరుధాన్యాలు, అపరాలు (పప్పుధాన్యాలు), నువ్వులు, ఆముదం, కూరగాయల పంటలు సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పంటలు తక్కువ నీటితోనే సాగు చేయడానికి అనుకూలంగా ఉండటంతో పాటు రైతులకు మంచి ఆదాయాన్ని అందించే అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు తమ ప్రాంతంలోని రైతు వేదికలకు హాజరై నాణ్యమైన విత్తనాలను పొందడంతో పాటు వ్యవసాయ నిపుణుల సూచనలు తీసుకుని వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఎప్పటికప్పుడు సాంకేతిక సలహాలు అందిస్తారని తెలిపారు. జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ముగిసిన సీబీఎస్ఈ క్లస్టర్ 7 ఖోఖో పోటీలు....

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో గత మూడు రోజులుగా ఉత్సాహంగా సాగిన సీబీఎస్ఈ క్లస్టర్ 7 ఖోఖో పోటీలు ఘనంగా ఆదివారం ముగిశాయి. ఈ ముగింపు,బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల జీవితాన్ని, విజయాలను ఉపాధి అవకాశాలను ఎంతో ప్రభావితం చేస్తాయని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రీడలకు తగిన ప్రోత్సాహంతో పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మూడు రోజులుగా అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన విద్యార్థులకు, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వసతులు కల్పించిన నిర్వాహకులకు, సహకరించిన రిఫరీలు, మేనేజర్లు, ఎంపైర్లు, కోచ్‌లు, ప్రిన్సిపాల్స్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీల్లో వివిధ కేటగిరీల వారిగా విజేతలుగా నిలిచిన పాఠశాలల వివరాలు వెల్లడించారు. అండర్ 14 విభాగంలో ఏకశిలా హై స్కూల్ (వర్ధన్నపేట) ప్రథమ స్థానం సాధించగా, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (నాచారం, మల్కాజ్గిరి) ద్వితీయ స్థానం, ఎస్సార్ విద్యానికేతన్ (గద్వాల్) తృతీయ స్థానం, అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ (సికింద్రాబాద్) నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాయి. అండర్ 17 విభాగంలో మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల (రాపాడు, అనంతపురం) ప్రథమ స్థానంలో నిలవగా, సూర్య అకాడమీ (బాచుపల్లి, హైదరాబాద్) ద్వితీయ స్థానం, బివి భువన్ రెసిడెన్సి (తాడేపల్లిగూడెం) తృతీయ స్థానం, పల్లవి స్కూల్ (బండ్లగూడ, కీసర) నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. అండర్ 19 విభాగంలో శ్రీప్రకాష్ విద్యానికేతన్ (ఆంధ్రప్రదేశ్) ప్రథమ స్థానం సాధించగా, పల్లవి మోడల్ స్కూల్ (అల్వాల్, సికింద్రాబాద్) ద్వితీయ స్థానం, అక్షర విద్యాలయ (నెల్లూరు) తృతీయ స్థానం, దిహైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హనుమకొండ) నాలుగో స్థానంలో నిలిచాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ రెఫరీస్ బోర్డ్ కన్వీనర్ వి. సూర్య ప్రకాష్, సీబీఎస్ఈ పరిశీలకుడు ఎం. భరత్ కుమార్, భారతీయ మహిళా జట్టు కోచ్ కే. నరేష్‌తో పాటు వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, పీఈటీలు, కోచ్‌లు, మేనేజర్లు క్రీడాకారులు పాల్గొన్నారు.



జీవనశైలిని మార్చుకుంటేనే వ్యాధులకు చెక్...

వైద్య శిబిరంలో డా.ఎలగందుల శ్రీనివాస్

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ వారి జీవనశైలిని మార్చుకుని ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకుంటే మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ వంటి జీవనశైలి వ్యాధులకు చెక్ పెట్టవచ్చని వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్‌లోని కట్టరాంపూర్, గౌతమీనగర్, అయోధ్యనగర్, బాబానగర్, వాసుదేవ కాలనీ ప్రాంతాల ప్రజల కోసం ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. డిప్యూటీ మేయర్ సునీల్‌రావు శిబిరాన్ని ప్రారంభించగా, స్థానిక కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ లబ్ధిదారులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజుకు కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, మద్యం, ధూమపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. శిబిరంలో పాల్గొన్న ప్రతి లబ్ధిదారునికి ఒక నెలపాటు ఉచిత ఓపీ సేవలు అందించనున్నట్లు, భవిష్యత్తులో నిర్వహించే ప్రతి వైద్య శిబిరంలో ఈసీజీ పరీక్షలను కూడా అందుబాటులో ఉంచుతామని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి లబ్ధిదారునికి జూట్ బ్యాగ్, కిచెన్ కిట్, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా137ఏ జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోలా అన్నారెడ్డి, పులాల శ్యామ్, అల్లాడి ఆనంద్ కుమార్ శర్మ, డా.బి.ఎస్.రాజు, డా.ఉదయ్, డా.సాయి మేఘన, డా.సాయి ప్రీతమ్, డా.ఆర్.పీ. ప్రసాద్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



బకాయిలను వెంటనే చెల్లించండి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు, కార్మికులకు రావాల్సిన వేతన సవరణ (పీఆర్సీ),ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని,తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కరీంనగర్ జోన్ గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి రమణారావు అన్నారు. లేనిపక్షంలో ఆగస్టు 4న "ఛలో బస్ భవన్" నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017, 2021లో జరగాల్సిన పే రివిజన్‌లు సంవత్సరాల తరబడి ఆలస్యం కావడంతో దాదాపు 15,000 మంది ఆర్టీసీ ఉద్యోగులకు రూ. 6 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ బకాయిలు రాకముందే సుమారు 300 నుంచి 350 మంది ఉద్యోగులు మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా అధికారులను కలిసి విజ్ఞప్తి చేసినా స్పందన లేదన్నారు. ఉద్యోగుల జీతాల నుంచి కట్ చేసిన డబ్బులతో నడుస్తున్న తార్నాక ఆసుపత్రిలోనూ సరైన వైద్యం అందడం లేదని విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగులకు సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయకపోతే ఆగస్టు 4న చేపట్టే నిరసన కార్యక్రమానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జోనల్ అధ్యక్షుడు గంగాధర్, రాష్ట్ర అధ్యక్షుడు రాజయ్య, జనరల్ సెక్రటరీ బుచ్చిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

మురళీధర్ రెడ్డిని అరెస్టు చేయండి.

లేకుంటే మా కుటుంబ సభ్యులకు ఆత్మహత్యే శరణ్యం.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పీ. ఏ మురళీధర్ రెడ్డి, అతని అనుచరుల వేధింపులు భరించలేక తన భర్త ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కిరోసిన్ పోసుకొని ఆత్మ హత్య చేసుకొని మృతి చెంది మూడు రోజులు కావస్తున్న ఇప్పటికి అరెస్టు చేయలేదని మృతుని భార్య కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురళీధర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ సీ ఎం రేవంత్ రెడ్డికి టి పీ సీ సీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏ సీ పీ విజకుమార్ లను మృతుని భార్య సమత కుటుంబ సభ్యులు కోరారు. ఇప్పటికైనా మురళీధర్ రెడ్డి ని అతని అనుచరునులనుఅరెస్టు చేయాలన్నారు. లేకుంటే ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కుటుంబ సభ్యులం ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.

కార్గిల్ అమరవీరులకు ఘన నివాళి

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

శాతవాహన యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను ఆదివారం యూనివర్సిటీ గేట్ ముందర నిర్వహించారు. దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో ప్రాణాలను అర్పించిన జవాన్లకు విద్యార్థులు క్యాండిల్ వెలిగించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి త్యాగాలను స్మరిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు. కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన అపూర్వ ధైర్యసాహసాలు, దేశభక్తి ప్రతి భారతీయుడికి ఆదర్శమని జేఏసీ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని



కాపాడేందుకు ప్రాణాలర్పించిన వీర జవాన్ల త్యాగాలను ఎప్పటికీ మరువరాదని స్పష్టం చేశారు. యువతలో దేశభక్తిని పెంపొందించడం, సైనికుల సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ విద్యార్థులు, జేఏసీ నాయకులు కరికే మహేష్, వెంకటేష్, కార్తీక్, సుమన్, ప్రవీణ్, రమేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు....

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపక సంఘం జిల్లా కార్యవర్గాల ఎన్నిక.....

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల కార్యవర్గాలకు కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఎన్నికలు ఆదివారం నిర్వహించినట్లుఒక ప్రకటనలో పేర్కొన్నారు...ఈ ఎన్నికలలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ సత్యప్రకాశ్, కార్యదర్శిగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా డాక్టర్ రాజశ్రీ, ఉపాధ్యక్షుడిగా రాజయ్య, స్టేట్ కౌన్సిలర్ గా బూర్ల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ సంగీతారాణి, కార్యదర్శిగా డాక్టర్ శ్రీనివాస్, కోశాధికారిగా డాక్టర్ రాజకుమార్ ఎన్నికయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా శ్రీధర్ రావు, కార్యదర్శిగా డాక్టర్ ప్రసాద్ ఎన్నికయ్యారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ పురుషోత్తం, కార్యదర్శిగా డాక్టర్ మారుతిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికైన అభ్యర్థులందరికీ పిజిసిజిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

అవొపా మెరిట్ విద్యార్థులకు అవార్డుల ప్రధానం...

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్య అవొపా జమ్మికుంట ఆధ్వర్యంలో "అవొపా మెరిట్ అవార్డ్స్ 2026" కార్యక్రమం ఆదివారం ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ సభ్యులు, పెద్దలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మరియు ఇతర పోటీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులను అవొపా సంఘం గుర్తించి మెమెంటోలు, ప్రశంసా పత్రాలతో సత్కరించింది. వేదికపై సంఘ ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొని అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అవొపా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అవొపా అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆవోవ అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరబోయిన రమేష్, సామానారాయణ, పివి రామకృష్ణ, జిల్లా బాధ్యులు ఐత సుధాకర్, మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు లెంకళ్లపల్లి శరత్ కుమార్,జమ్మికుంట అవొపా అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నగేష్, మంచాల రాంబాబు,జోన్ ట్రెజరర్ బచ్చు రమేష్, సంఘ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.



చేనేత నాయకులకు, మహిళా సర్పంచులకు ఘన సన్మానం

పద్మశాలి ఆత్మగౌరవం ఇక రాజకీయాల్లోనూ రాణించాలి.

కమలాపూర్: ప్రభాత వార్త.

చేనేత వృత్తిని నిలబెడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులను గుర్తించేందుకు కమలాపూర్ పద్మశాలి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో ఆదివారం పద్మశాలి పరపతి సంఘం 16వ వార్షిక సభ ఘనంగా జరిగింది. ఈ సభలో భాగంగా నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాల అధ్యక్షులకు మరియు మండలంలోని పద్మశాలి మహిళా సర్పంచులకు ఘన సన్మానం చేశారు. కమలాపూర్, మర్రిపెల్లి గూడెం, గోపాలపూర్ చేనేత సహకార సంఘాలకు కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో పాటు దేశరాజ్ పల్లి సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి, గూనిపర్తి సర్పంచ్ బుర్ర రాధిక, కమలాపూర్ 7వ వార్డు సభ్యురాలు తుమ్మ స్వాతిలను పరపతి సంఘం నాయకులు మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకులు చేనేత కండువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేనేత కులం గొప్ప చరిత్ర కలిగిన కులమని, నేడు మన బిడ్డలు సహకార సంఘాల్లో, సర్పంచులుగా, ప్రజాప్రతినిధులుగా ఎదగడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తు రాజకీయాల్లో పద్మశాలీలు మరింతగా రాణించాలని, ప్రభుత్వ పథకాలను ప్రతి చేనేత కుటుంబానికి అందించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే కార్యక్రమంలో కమలాపూర్ పద్మశాలి పరపతి సంఘం నూతన కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షునిగా బొప్ప శివశంకర్, ఉపాధ్యక్షునిగా మెండు రమేష్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు సభకు హాజరైన పద్మశాలి కులస్తులు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యం రాజగోపాల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పులికంటి రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కమలాపూర్ మండల అధ్యక్షులు బొప్ప శివశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేదాశి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, పరపతి సంఘం అధ్యక్షులు పోరండ్ల కుమారస్వామి, బైరి సహదేవ్ తో పాటు పరపతి సంఘం సభ్యులు, పెద్ద సంఖ్యలో పద్మశాలి కులస్తులు పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. చేనేత పరిశ్రమను అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించేందుకు అందరం కలిసి పనిచేద్దామని సభ చివర్లో తీర్మానించారు.



ఘనంగా చత్రపతి సాహు మహారాజ్ జయంతి ఉత్సవాలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

చత్రపతి సాహు మహారాజ్ 152 వ జయంతి ఉత్సవం హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక టిడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో బిసి జేఏసి అధ్యక్షులు సందేల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి జేఏసి గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ... చత్రపతి సాహు మహారాజ్ జయంతి ఉత్సవాన్ని బిసి జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈనాడు బడుగు, బలహీన వర్గాల వారు కొంత వరకు రిజర్వేషన్లు అనుభవిస్తున్నారంటే ఆనాడు చత్రపతి సాహు మహారాజ్ 1902 వ సంవత్సరంలో తీసుకున్నటువంటి సాహసోపేతమైన నిర్ణయం మూలంగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అతని ఆశయానికి అనుగుణంగా రాజ్యాంగంలో రిజర్వేషన్ల గురించి పొందుపరచడం జరిగిందని అన్నారు. విద్య కుల వివక్ష మహిళా సాధికారత కొరకు ఆనాడు అతను తీసుకున్నటువంటి నిర్ణయమే ఈనాడు బలంగా పనిచేస్తున్నందున చత్రపతి సాహు మహారాజును బడుగు, బలహీన వర్గాల బిడ్డలు ప్రతిరోజు అతని సేవలు నెమరు వేసుకోవలసిన బాధ్యత ప్రతి బడుగు, బలహీన వర్గాలకు చెందిన పౌరుని పైన ఉంటుందని నొక్కి చెప్పారు. చత్రపతి సాహు మహారాజ్ తీసుకున్నటువంటి నిర్ణయాన్ని అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా ఈనాటి కేంద్ర ప్రభుత్వము బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించి బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి నాయకులు చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, మున్సిపల్ కౌన్సిలర్ ఇల్లందుల సమ్మయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ తడికమళ్ళ శేఖర్, బిసి సంక్షేమ సంఘం హుజూరాబాద్ నియోజకవర్గం మహిళా ప్రధాన కార్యదర్శి దేవసాని ప్రియదర్శిని, బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గజ్వేల్ మధుసూదన్, అంబేద్కర్ కమిటి అధ్యక్షులు ఆడెపు సురేందర్, కొలిపాక క్రాంతి, మల్లేశం, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



శుభ కార్యానికి హాజరైన ఎమ్మెల్యే.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో నీ ఓ ఫంక్షన్ హాల్ లో అదే గ్రామానికి చెందిన పాత్రికేయుడు దాసారపు రాధాకృష్ణ కుమార్తె శుభకార్యానికి స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జమ్మికుంట,వీణవంక,ఇల్లందకుంట బి ఆర్ ఎస్ నేతలతో కలిసి హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించారు.ఆయన వెంట కె డి సి సి బి వైస్ చైర్మన్ పింగళి రమేష్,జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ దిలీప్, వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి,మాజీ జడ్పీటీసీ మాడ సాధవ రెడ్డి, ,వైస్ చైర్మన్ వాజీద్,మాజీ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ,మాజీ మున్సిపల్ ఛైర్మన్లు రాజేశ్వర్ రావు, రామస్వామి,మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ తో పాటు తదితరులు ఉన్నారు





వావిలాల గ్రామ రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో జమ్మికుంట మండల



అధ్యక్షులు దబ్బేట రవీందర్ ఆధ్వర్యంలో వావిలాల రజక సంఘం నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొడ్డు ఓదెలు గౌరవ అధ్యక్షులు కాసర్ల ఓదెలను ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు గౌరవ అధ్యక్షులకు పాలకవర్గానికి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం నివాసంలో వారిని ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

వర్షం కురిసింది.. రైతన్న సంబరం మిన్నంటింది..

జమ్మికుంట/ హుజూరాబాద్ , ప్రభాతవార్త:

వానోచ్చెనంటే వరదోస్తది.. వరదొచ్చెనంటే నాట్లు పడుతాయి.. కుంటలు, చెరువులు నిండుతాయి.. నెల రోజులుగా చూస్తున్న రైతుల నీరిక్షణకు కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఇందుర్తి, శానగోండ పలు ప్రాంతాలలో ఆదివారం మద్యాహ్నం ఒక్కసారిగా మేఘామృతమై.. జోరుగా వర్షం కురవడంతో.. నాట్లు వేసుకోవడానికి పొలం దున్ని సిద్ధం చేసుకున్న రైతు జనార్ధన్‌గౌడ్ వర్షం కురిసిన సంతోషాన్ని తట్టుకోలేక వానలోనే అంబరాన్నంటే సంబరంతో చిందులు వేస్తున్న దృశ్యం సామాజిక మాధ్యమాలలో అందరిని సంబర పరుస్తున్నది.



మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన మోటము అరవింద్,సముద్రాల కొండక్కతో పాటు తదితర కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మృతికి గల కారణాలు తెలుసుకొని,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్, బి ఆర్ ఎస్ నేతలు రాజేంద్రప్రసాద్ ,యాసిన్,రవి పాల్గొన్నారు.



విద్యార్థి ఉద్యమానికి మద్దతుగా ఎన్ఎస్‌యూఐ సంబరాలు

నీట్ వివాదంపై కేంద్రం దిగివచ్చిందన్న ఎన్ఎస్‌యూఐ

ఖని చౌరస్తాలో ర్యాలీ.. అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు నివాళి

గోదావరిఖని, ప్రభాత వార్త:



విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా సాగిన ఉద్యమం ఫలించిందని పేర్కొంటూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఖని చౌరస్తాలో ఆదివారం విజయ సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచనల మేరకు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ నాయకత్వంలో, ఎన్ఎస్‌యూఐ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మెంటం ఉదయ్ రాజ్ మాట్లాడుతూ, నీట్-యూజీ 2026 పరీక్షకు సంబంధించిన పరిణామాలపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు దేశవ్యాప్తంగా ప్రభావం చూపాయని అన్నారు. విద్యార్థుల స్వరం బలంగా వినిపించడంతో కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, నిష్పాక్షిక పరీక్షా విధానం కోసం ఎన్ఎస్‌యూఐ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ)లో సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. యువతకు రాజకీయాల్లో మరింత అవకాశాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనను స్వాగతిస్తున్నామని, యువత ఆలోచనలకు చట్టసభల్లో స్థానం కల్పించడం సమాజాభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల సమస్యలపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నిరంతరం స్పందిస్తూ ఉద్యమాల్లో పాల్గొంటున్నారని, యువతకు ఆయన అండగా నిలుస్తున్నారని కొనియాడారు. విద్యార్థుల ఐక్యతతోనే మార్పు సాధ్యమవుతుందని, ఈ విజయాన్ని అంతిమంగా కాకుండా ఉద్యమంలో మరో ముందడుగుగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు గంగారపు ప్రవీణ్, సంధీ అక్షయ్, కేశవ, జీవన్, ఆకాష్, కార్తీక్, చరణ్, దినేష్, సుమంత్, అభిషేక్, సనిత్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, రికీతో పాటు కాంగ్రెస్ నాయకులు కల్వ లింగస్వామి, ఓదెలు, ధీటీ బాలరాజు, కొప్పుల శంకర్, ముస్తఫా, గట్ల రమేష్, తిప్పారపు శ్రీనివాస్, ఫజల్, దూళికట్ట సతీష్, పెద్దెల్లి ప్రకాష్, మోహిత్ సన్నీ, సదానందం పాల్గొన్నారు.

సిబ్బంది కొరతతో రామగుండం కార్పొరేషన్ నిర్వీర్యం

ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీపీఐ డిమాండ్

మాస్టర్ ప్లాన్ ఖరారు కాకముందు కూల్చివేతలు వద్దని హెచ్చరిక

గోదావరిఖని,ప్రభాత వార్త:



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో భారీగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేసింది. నగర ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం భాస్కరరావు భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గోషిక మోహన్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య మాట్లాడారు. రామగుండం కార్పొరేషన్‌లో మంజూరైన పోస్టులతో పోలిస్తే సగానికి పైగా ఖాళీగా ఉండడంతో అభివృద్ధి పనులు, ప్రజా సేవలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని వారు అన్నారు. ముఖ్యంగా ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ విభాగాల్లో సిబ్బంది కొరత కారణంగా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని విమర్శించారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమ నిర్మాణాల విషయంలో పారదర్శకత లోపించిందని, రాజకీయ ఒత్తిళ్లతో కొందరు అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ శాఖల పనితీరుపై స్వతంత్ర విజిలెన్స్ విచారణ జరిపి, అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామగుండం నగర అభివృద్ధికి స్పష్టమైన మాస్టర్ ప్లాన్‌ను ముందుగా ప్రజలకు ప్రకటించాలని కోరారు. మాస్టర్ ప్లాన్‌లో రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులను వెల్లడించిన తర్వాతే సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి ప్రణాళిక లేకుండా కూల్చివేతలు నిర్వహిస్తే సీపీఐ ప్రజల తరఫున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ నగర నాయకులు మడికొండ ఓదమ్మ, ఆశాల రమ, శనిగరపు చంద్రశేఖర్, సిరిసిల్ల మల్లేష్, రాణవేణి సుధీర్ కుమార్, ఆశాల నవీన్, సాదుల శివ, అబ్దుల్ కరీం, తిరుమల, పోతరాజు నాగరాజు, అనూప్ సాయి, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్ఎస్ విజేత శశాంక్‌కు గోదావరిఖనిలో ఘన సన్మానం

స్నేహసాహితి గ్రంథాలయంలో అభినందన సభ

తల్లిదండ్రులతో పాటు కానిస్టేబుల్ ప్రవళికకు సత్కారం

గని ప్రాంత యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు రావాలి

జీఎం లలిత్ కుమార్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన భారత అటవీ సేవ (ఐఎఫ్ఎస్)లో ఎంపికైన దహగామ శశాంక్‌కు ఆదివారం స్నేహసాహితి గ్రంథాలయంలో ఘన సన్మాన అభినందన సభ నిర్వహించారు. రైతు సంక్షేమ సమితి, స్నేహసాహితి గ్రంథాలయం, పలు స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సింగరేణి ఆర్‌జీ1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐఎఫ్ఎస్ విజేత శశాంక్‌తో పాటు ఆయన తల్లిదండ్రులు దహగామ ఉమామహేశ్వర్, నాగలక్షి ్మలను ఘనంగా సన్మానించి అభినందించారు. అలాగే కానిస్టేబుల్‌గా ఎంపికై విధులు నిర్వహిస్తున్న ప్రవళికను కూడా ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి గని ప్రాంతానికి చెందిన యువత ఐఎఫ్ఎస్, సివిల్ సర్వీసులు, గ్రూప్1, గ్రూప్2 వంటి ప్రతిష్ఠాత్మక ఉద్యోగాల్లో రాణించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. కార్మికులు, ఉద్యోగుల పిల్లలు కష్టపడి చదివి దేశ అత్యున్నత సేవల్లో స్థానం సంపాదించడం ఈ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ యువత ఉన్నత ఉద్యోగాలకు సిద్ధమయ్యేలా అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. శశాంక్ సాధించిన విజయాన్ని ఆదర్శంగా తీసుకుని మరింత మంది యువత లక్ష ్యసాధన దిశగా కృషి చేయాలని, క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని సూచించారు. జ్ఞానంతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించుకుంటూ విలువలతో కూడిన సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దహగామ శశాంక్ మాట్లాడుతూ తన విజయానికి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గురువులు, బంధువులు, మిత్రులు అందించిన ప్రోత్సాహమే కారణమని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఏలేశ్వరం వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముడిమడుగుల మల్లన్న, సీహెచ్ ఉపేందర్, వేల్పుల నారాయణ, పుట్ట రాజన్న, వేముల అశోక్, జేవీ రాజు, కార్పొరేటర్లు మహేష్, మేకల సమ్మయ్య, అబ్బాస్, దామరి శంకర్, జ్యోతి, ఆకుల రాజారాం, ములుగు వెంకటేష్, మార్వాడి సుదర్శన్, సల్పాల రమేష్, ఎరుకల రాజయ్య, ఎరుకల పోశయ్య, ఎలకటూరి శంకర్, ఉదయ్ బక్కి, ఎనగంటి శ్రీనివాస్, జమాతే ఇస్లామీ ప్రతినిధులు ఫసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

పెద్దపల్లి వార్త



వర్షాల కోసం వరుణ దేవుడికి, పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

ఓదెల,ప్రభాతవార్త:



హరిపురం గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామదేవత శ్రీ పోచమ్మ తల్లికి, వరుణ దేవునికి ఆదివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల మండలంలోని హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని చెరువులు, కుంటలు నిండుగా నీటితో కళకళలాడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు మంచి దిగుబడులు లభించాలని, గ్రామ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు రైతులు మహిళలు పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని మంచి పంటలు పండు రైతులు ప్రజలు సుభిక్షం ఉండాలని ప్రత్యేక పూజలు అలాగే వరుణ దేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయం అభివృద్ధి చెందాలని విశేషంగా పూజలు చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాటూరి మహేందర్, గ్రామ నాయకులు జైపాల్ రెడ్డి, ముప్పు రాకేష్, మరబోయిన పర్వతాలు, కొండల్ రెడ్డి, తుమ్మల లక్ష్మ ణ్య, చంద్రయ్య, బేరం అనిల్, తోట్ల హరీష్, గ్యారవేని అనిల్, పవన్, ఉదయ్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సిఈఐఆర్ పోర్టల్‌తో పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి పొందవచ్చు

పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మధుకర్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



సిఈఐఆర్ పోర్టల్‌తో పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి పొందవచ్చని పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మధుకర్ తెలిపారు. పెద్దపల్లి మండలం రేగడిమద్దికుంటకు చెందిన మల్యాల రాజకుమార్ తన రూ.50వేల విలువైన ఫోన్‌ను గత కొద్ది రోజుల క్రితం పోగొటు ్టకున్నాడు. కాగా తన సెల్ ఫోన్ వివరాలతో సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సిఈఐఆర్ సాంకేతికతతో రాజకుమార్ ఫోన్‌ను గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మధూకర్ ఆదివారం రాజ్‌కుమార్‌కు ఫోన్‌ను తిరిగి అప్పగించారు. ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఆందోళన చెందకుండా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసి తిరిగి పొందాలని సూచించారు. పోగొట్టుకున్న తన ఫోన్‌ను గుర్తించి, తిరిగి అప్పగించిన పోలీసులకు రాజ్‌కుమార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

విప్ చింతకుంట కు ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:ఆదివారం రోజున జూలపల్లి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసినందుకు రాష్ట్ర మంత్రి హోదా వచ్చిన సందర్భంగా మండలంలోని గ్రామాల సర్పంచులు కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తొగరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాంపల్లి సంపత్ కుమార్, దండే వెంకటేశ్వర్లు, మెండ తిరుపతి, సూర ప్రభుదాస్, లంక స్వామి, వీరయ్య, కిషోర్, లచ్చయ్య, యాదగిరి, మాజీ మార్కెట్ చైర్మన్ పాతకుల అనిల్ పాల్గొన్నారు.



చొప్పదండి వార్త

కేంద్ర ప్రభుత్వంపై యువత సాధించిన విజయం

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి



చొప్పదండి, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ వ్యవహారంలో ఎంతోమంది యువతను పొట్టన పెట్టుకోవడమే కాకుండా, లీకేజీ వ్యవహారంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద యువతి యువకులు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తే కేంద్ర ప్రభుత్వ బలగాలు విచక్షణారహితంగా లాటి చార్జ్ కనివిని ఎరగని రీతిలో మహిళా విద్యార్థులని కూడా చూడకుండా అసభ్యకరంగా వ్యవహరించడం చరిత్రలో నిలుస్తుందని, ఇలాంటి తరుణంలో కూడా విద్యార్థి యువతీ యువకులు పోరాటం చేసిన తీరు ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించిందని, వెంటనే స్పందించాల్సిన కేంద్ర ప్రభుత్వం తీరుతో దేశవ్యాప్తంగా నిరసనలు జరిగిన తీరుతో దిగివచ్చిన కేంద్రం ప్రధాన మూడు డిమాండ్లను నెరవేర్చడం ఇది ముమ్మాటికి యువత సాధించిన విజయమని రామగుండం నియోజకవర్గ డిజిటల్ సభ్యత్వ సేకరణ ఇంచార్జ్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రవీందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికి కూడా బి జె పి కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పట్ల నీట్ పేపర్ లీకేజీ పై ఇతర పార్టీలపై బురద చల్లటం ఆ పార్టీ నేతల సోషల్ మీడియాలో ప్రచారం చేయటం సిగ్గు చేటన్నారు. ఒక కేంద్ర మంత్రి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయటం జరిగిన మోడీ పాలన మచ్చ లేనిదని మొండిగా వాదించటం సిగ్గు చేటన్నారు. ఎంతో సున్నితమైన వ్యక్తిత్వం కలిగిన నీట్ విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారటం వల్ల, ఎంతో మనోవ్యధకు గురై 28 మంది విద్యార్థుల మరణించటం జరిగే వరకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవటం చాలా బాధాకరం అన్నారు. త్వరగా నిర్ణయం తీసుకుంటే అంత మంది ప్రాణాలు కోల్పోవడం జరిగేది కాదన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల బలిదానాలకు, ఉద్యమానికి తలొగ్గి కఠినమైన చట్టాన్ని తీసుకురావడం శుభపరిణామం అని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.

కాలుష్యం కోరల్లో కోనేరుపల్లి

బొగ్గుల తయారీ మండి తో ఇబ్బందుల్లో ప్రజలు

అనుమతులు లేకున్నా కొనసాగుతున్న మండి

అనారోగ్యం పాలవుతున్న ప్రజలు



చొప్పదండి, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా కేంద్రానికి పూత వేటులో చొప్పదండి మండల పరిధిలోని కోనేరుపల్లి గ్రామంలో బొగ్గులను తయారు చేసే కట్టెల మండి ని ఏర్పాటు చేసుకొని గత రెండు సంవత్సరాలకు పైగా అక్రమార్కులు నిర్వహిస్తుండడంతో విపరీతమైన పొగ ఇళ్లలో చేరి గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుండడమే కాకుండా ప్రాణాంతక వ్యాధులు వచ్చేందుకు సంకేతాలు ఇస్తున్న ఏ అధికారి కూడా పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు రెండు సంవత్సరాల క్రితం ఒక వ్యక్తి అనుమతులు తీసుకొని కట్టెల మండి ఏర్పాటు చేసుకొని కాల్చుతూ బొగ్గుల తయారీ కేంద్రంగా ఏర్పాటు చేసుకున్నాడు. అయితే గ్రామస్తులు గత రెండు సంవత్సరాల క్రితం నుండి ఫిర్యాదులు చేస్తూ వస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రి వేళల్లో బొగ్గును తయారు చేసేందుకు కట్టెల మండేలను ఏర్పాటు చేసుకొని నిప్పు పెట్టి కాల్చు తుండడంతో రాత్రి వేళ తోపాటు తెలతెలవారగానే పొగ అంతా గ్రామాన్ని చుట్టి ముట్టడం మే కాకుండా, ఇళ్లలోకి చేరడంతో గ్రామస్తులు ముఖ్యంగా చిన్నపిల్లలు ఇప్పటికే శ్వాస కోశ వ్యాధుల బారిన పడే సంకేతాలు ఇస్తున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకున్నా బొగ్గుల తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తుండడం పట్ల ప్రజలు ఇప్పటికే ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సదరు వ్యక్తి యదేచ్ఛగా బొగ్గుల తయారీని కొనసాగిస్తుండడం గమనార్హం. ప్రాణాంతక వ్యాధులు క్యాన్సర్ లాంటివి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో ప్రజలు మానసికంగా క్షోభను అనుభవిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వీటిపై దృష్టి సారించి ఇలాంటి తయారీ కేంద్రాలను తక్షణమే మూసివేసి సదరు వ్యక్తులపై కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజలను కాపాడాలని కోనేరుపల్లి ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

యువతను చైతన్య పరచడమే లక్ష్యం

త్వరలో కార్యచరణ ప్రణాళిక

బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంగ నరేష్



చొప్పదండి,ప్రభాతవార్త: జిల్లాలో యువతను చైతన్య పరచడమే లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళికతో త్వరలో ముందుకు సాగటం జరుగు తుందని కరీంనగర్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు సంగ నరేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం చొప్పదండిలో విలేకరులతో మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందన్న విషయాన్ని ఆకలింపు చేసుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా సమావేశాలు నిర్వహించి చైతన్య పరిచే విధంగా కృషి చేయడం జరుగు తుందని పేర్కొన్నారు. యువజన సంఘాలను కూడా చైతన్య పరచడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించి, పథకాలలో యువతను భాగస్వామ్యం చేసే విధంగా కృషి చేయడం జరుగు తుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో పర్యటిస్తూ భారతీయ జనతా పార్టీ పట్ల, మోడీ ప్రభుత్వ పాలన పట్ల ఆకర్షితులను చేస్తూ బీజేవైఎం తోపాటు బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు కార్యచరణ ప్రణాళికతో త్వరలో ముందుకు వెళ్తామని నరేష్ పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్ష విధానాన్ని పటిష్టం చేసేందుకై ఎన్ టి ఏ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో కఠిన చట్టాన్ని తీసుకురావడం ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రిమండలి సాహసోపేతమైన నిర్ణయం అన్నారు.

విద్యుత్ అంతరాయంతో అవస్థలు పడ్డ ప్రజలు

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని 14 వ వార్డులో ఆదివారం ఉదయం 9నుండి సాయంత్రం 5 గంటల వరకుగంటల తరబడి విద్యుత్ అంతరాయం ఏర్పడింది, అయితే ఈ వార్డులో విద్యుత్ అదనపు సామర్థం కలిగిన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకై చేపట్టిన పనుల వల్ల సరఫరా నిలిపివేసినట్లు సిబ్బంది పేర్కొన్నప్పటికీ, ఎ లాంటి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేసి గంటల తరబడి పనులు సాగించడం పట్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గుర య్యారు, విద్యుత్ యార్డ్, లైన్ మరమ్మత్తు, చెట్ల కొమ్మల నరికివేత ఇతర మరమ్మత్తు పనులు చేపట్టే ముందు వినియోగదారులకు వివిధ మాధ్యమాలు ద్వారా సమాచారం అందించే అధికారులు ఆదివారం రోజు ఎలాంటి సమాచారం లేకుండానే ఆకస్మాత్తుగా సరఫరా నిలిపివేయడంతో కరెంటు సరఫరా నిలిచిపోయి ఎప్పుడు వస్తుందో తెలియక ప్రజలు ఇంటి అవసరాలకు అనేక అవస్థలు పడ్డారు, సుమారు ఎనిమిది గంటల పాటు సరఫరా లేకపోవడం వల్ల ప్రజలు అనేక అవస్థలు పడ్డారు,కాగా, వార్డులో మెరుగైన విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు వల్ల సరఫరా నిలిపి వేశామని దీనివల్ల కొంత అసౌకర్యం కలిగిందని కొత్త ట్రాన్స్ఫార్మర్ తో ఏర్పాటుతో వినియోగదారులకు మెరుగైన సరఫరా జరుగుతుందని ఏఈ దయానంద్ చెప్పారు,

రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో తాటి పల్లి గురుకుల విద్యార్థుల హవా

మల్యాల,ప్రభాతవార్త ఈ నెల 25న కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ యోగ పోటీలలో మల్యాల మండలంలోని తాటి పల్లి గురుకుల పాఠ శాలకు చెందిన గురుకుల విద్యార్థినులు రాష్ట్రం లోనే వివిధ పత కాలతో విజయ దుందుభి మోగించారు,10 వ తరగతి కేటగిరీలో కమలినీ సిల్వర్ మెడల్ ,గీతిక సిల్వర్ మెడల్, మనోజ్ఞ బ్రాంజ్ మెడల్, 8 వ తరగతి కేటగిరీలో గీతిక సిల్వర్ మెడల్, ఋత్విక్‌శ్రీ బ్రాంజ్ మెడల్,5వ తరగతి కేటగిరీలో సాత్విక సిల్వర్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ మానస,పీఈటి మధులిక తెలిపారు. రాష్ట్ర స్థాయిలో విజయ దుందుభి మోగించి పతకాలు సాధించిన విద్యార్థినులను ఈ సందర్భంగా వారు అభినందించారు.

శభాష్ రాజశేఖర్...

నాలుగో వార్డులో సమస్యకు పరిష్కారం



చొప్పదండి,ప్రభాతవార్త: ప్రజా ప్రతినిధి అంటే ప్రజల సమస్యలు తెలుసుకుని ముందుండి సమస్యను పరిష్కరించే వారే నిజమైన ప్రజా ప్రతినిధులు అని ప్రజలకు తెలియపరచుతూ చొప్పదండి పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలో ప్రజలు వర్షానికి రోడ్డు బురదమయం అయింది మొరం పోయించి సమస్యను పరిష్కరించాలని కోరగానే వెంటనే స్పందించిన నాలుగో వార్డ్ కౌన్సిలర్ కనుమల్ల రాజశేఖర్ పోరం పోయించారు. రోడ్డు అంతా వర్షపు నీటితో ఉండి ప్రజలు బయటికి వెళ్లలేని స్థితిలో ఉండడంతో వెంటనే స్పందించిన కౌన్సిలర్ రాజశేఖర్ మొరాన్ని తెప్పించి ట్రాక్టర్ బ్లేడ్ బండి సహాయంతో దగ్గరే ఉండి రోడ్డును మొరంతో సమానం చేయించారు. అప్పటికప్పుడు వార్డు ప్రజల కోరిన వెంటనే సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ కనుమల్ల రాజశేఖర్ ను వార్డు ప్రజలు అభినందించారు. ఎన్నుకున్న ప్రజా ప్రతినిధి ఇలాగే ఉండాలంటూ, సమస్య చెపితే కనిపించని ప్రజా ప్రతినిధులు ఉన్న ఈ కాలంలో రాజశేఖర్ స్పందన అభినందనీయం.

పెద్దమ్మ గుడి నిర్మాణానికి రెండు లక్షల విరాళం

రామడుగు, ప్రభాతవార్త :



రామడుగు మండల కేంద్రంలో ముదిరాజు కులస్థుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి గాను రామడుగు గ్రామ సర్పంచ్ మహమ్మద్ మొహీజ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి ముదిరాజ్ ల అభ్యర్థన మేరకు సామాజిక సేవా వేత్త,ప్రజా సేవకుడు కరీంనగర్ రేనే హాస్పిటల్ యజమాని డా..బంగారు స్వామి వారి తల్లి బంగారు లక్ష్మి జ్ఞాపకార్థం పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు నగదును విరాళంగా అందజేశారు. భవిష్యత్తులో కూడా గుడి నిర్మాణానికి తన వంతుగా సహాయం అందిస్తానని తెలియజేసారు.ఇట్టి విరాళాన్ని గ్రామ సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ ముదిరాజ్ కులస్థుల పెద్దమనుషులు కు ఆదివారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు డా,బంగారు స్వామి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు,ముదిరాజ్ సంఘం పెద్ద మనుషులు,ముదిరాజ్ సొసైటీ సభ్యులు,ముదిరాజ్ యువకులు,కులస్తులు పాల్గొన్నారు.

వేములవాడ నుండి అన్ని పుణ్యక్షేత్రాలకు బస్సులు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
ఎన్గల్ లో సిరికొండ బస్సు ప్రారంభం
చందుర్తి / ప్రభాతవార్త





వేములవాడ పుణ్యక్షేత్రం నుండి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు బస్సులు ప్రారంభించినట్లు. మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ ఆర్టీసీ బస్ డిపో నుంచి ఎన్గల్ , బండపల్లి మరిమడ్ల మీదుగా నిజామాబాద్ జిల్లా సిరికొండ వరకు నూతన బస్ సర్వీసును రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ కొత్త బస్సుతో రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల మధ్య రవాణా అనుసంధానం మరింత బలోపేతం కానుందన్నారు.తిరుగు ప్రయాణంలో ఈ బస్సు కరీంనగర్‌కు వెళ్లేలా షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వేములవాడ నుంచి వివిధ ప్రాంతాలకు దశలవారీగా కొత్త బస్సు సర్వీసులు ప్రారంభిస్తున్నామని చెప్పారు. సుమారు 20 సంవత్సరాల తర్వాత ఈ మార్గంలో మళ్లీ బస్సు సర్వీసు ప్రారంభం కావడం సంతోషకరమైన విషయమని, ఇది స్థానిక ప్రజల చిరకాల కోరిక నెరవేరినట్లు పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వ హయాంలో వేములవాడ ఆర్టీసీకి 20 కొత్త బస్సులు అందించామని, వాటి ద్వారా గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యాలను విస్తరిస్తున్నామని వివరించారు. ఇటీవలే చందుర్తి మండలం కొత్తపేట గ్రామానికి, అలాగే పలు దేవాలయాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు.వేములవాడను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ఆయన, రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం తాజాగా రూ.99.40 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇప్పటికే గత బడ్జెట్లలో రూ.150 కోట్లు విడుదల కాగా, తాజా నిధులతో కలిపి మొత్తం రూ.249.40 కోట్లు ఆలయ అభివృద్ధి, విస్తరణ కోసం కేటాయించినట్లు తెలిపారు.గతంలో కేసీఆర్ ఆలయ అభివృద్ధికి భారీ నిధులు ఇస్తామని హామీలు ఇచ్చి అమలు చేయలేదని ఆరోపించారు. ప్రస్తుతం మాత్రం ప్రజా ప్రభుత్వం మాటలకు కాదు, చేతలకు ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. రూ.150 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఇప్పటికే సుమారు 45 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.తాజాగా రూ.99.40 కోట్ల నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరో వెయ్యి సంవత్సరాలు నిలిచేలా రాజన్న ఆలయాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించే దిశగా ఇప్పటికే ముంబయి నుంచి వేములవాడ రాజన్న సన్నిధికి నేరుగా బస్సు సర్వీసు ప్రారంభించామని, అది విజయవంతంగా కొనసాగుతోందన్నారు. అదేవిధంగా వేములవాడ నుంచి యాదాద్రి, తిరుపతి, శ్రీశైలం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు కూడా బస్సు సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన చోట్ల కొత్త మార్గాలను ప్రారంభిస్తూ, గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నియోజకవర్గంలోని వడ్డాడు, మన్నెగూడం వంటి గ్రామాలకు కూడా కొత్త బస్సు సర్వీసులు ప్రారంభించినట్లు తెలిపారు.ఎన్గల్ గ్రామంలో కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే గ్రామంలో హై లెవల్ బ్రిడ్జి, మామిడిపల్లి గ్రామం వరకు అక్కడి దేవాలయానికి రహదారి సౌకర్యం కూడా త్వరలో కల్పిస్తామని హామీ ఇచ్చారు.విద్యా రంగంలో భాగంగా రూ.200 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను చందుర్తి మండలానికి తీసుకురావడం ప్రభుత్వం సాధించిన మరో కీలక విజయమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలంటే ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి అండగా నిలవాలని విప్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అసనిపర్తి శోభారాణి. రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఆత్మకమిటి చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి. మాజీ జెడ్పిటిసిలు నాగం కుమార్. పొద్దుపొడుపు లింగారెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్. సర్పంచులు కటకం మల్లేశం. బొజ్జ మల్లేశం. మోకేనపల్లి దేవరాజు. పులి సత్యం. దూది మనిషా శ్రీనివాసరెడ్డి. గండి నారాయణ నాయకులు గసి కంటి ప్రభాకర్.లాండే తిరుపతి. పసుల ప్రణయ్. చింతపంటి రామస్వామి . ఇసాక్.సంటి దాసు, వట్టిమల రవి, సంతపురి బాలు. ధర్మపురి శ్రీనివాస్ ఆర్టీసీ సిబ్బంది మురళి. శ్రీనివాస్. రవి. శ్రీనివాస్ యాదవ్ వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



రాజన్న ఆలయానికి నిధులు మంజూరు

హర్షం వ్యక్తం చేసిన రుద్రంగి కాంగ్రెస్ శ్రేణులు

రుద్రంగి ప్రభాత వార్త :



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరి పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ఏఎంసీ చెలుకల తిరుపతి తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భముగా వారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం పెద్ద మనసుతో నిధులు మంజూరు చేయడం హర్షించతగ్గ విషమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి విడతలో రూ. 50 కోట్లు, 2024లో రెండవ విడతగా రూ. 100 కోట్లు మంజూరు చేశారని గుర్తుచేసారు. ఆ నిధులతోనే ఇప్పటివరకు 45 శాతం ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, నిన్నటి రోజున మరో రూ. 99 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ జీవో ఇవ్వడం అభినందనీయమన్నారు. వేములవాడను టెంపుల్ సిటీగా చేస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని, ఇప్పటికే దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, దశల వారీగా నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ లకు రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగ నర్సయ్య, నాయకులు గట్ల మీనయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పల్లి గంగాధర్, పుటుకపు మహేష్, గుగ్గిళ్ళ వెంకటేష్, దయ్యాల శ్రీనివాస్, మోతే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

బోయిన్ పల్లి / (ప్రభాత వార్త)



మండల కేంద్రమైన బోయినపల్లి లో మండల కేంద్రంలో గౌడ కులస్తులు ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ఉపవాసంతో నెత్తిన బోనం ఎత్తుకొని అత్యంత భక్తి శ్రద్దల మధ్య ర్యాలీ గా పోచమ్మ ఆలయానికి తరలి వెళ్లారు. అనంతరం పోచమ్మ దేవతకు నైవేద్యం సమర్పించారు. పిల్లాపాపలు చల్లగా ఉండాలని.. సమృద్ధిగా వర్షాలు కుర వాలని పోచమ్మ దేవతకు ముక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సర్పంచ్ నల్లా మోహన్,ఉప సర్పంచ్ మెరుపుల చందన జలంధర్ గౌడ్,గౌడ కులస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలి

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,
బిఆర్ఎస్ నాయకులు లెంకల సత్యనారాయణ రెడ్డి

బోయిన్ పల్లి, (ప్రభాత వార్త)



బోయిన్ పల్లి మండలం లోని మర్ల పేట గ్రామంలో మాజీ బోయిన్ పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు లెంకల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకునే విధంగా నీరును తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎలినో ప్రభావంతో రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా ఇబ్బందికరంగా మారిందని రైతులకు నీరు అందితేనే వ్యవసాయం పూర్తిస్థాయిలో బాగుపడుతుందని దీనిని గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బి .ఆర్ .ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును కాపాడాలి

బుత్ లెవల్ ఏజెంట్ల పాత్ర కీలకం

బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ

రుద్రంగి ప్రభాత వార్త :



అర్హత గల ప్రతి ఒక్కరి ఓటును కాపాడే భాద్యత బూత్ ఏజెంట్లు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఓటు హక్కు కల్పించేందుకు విదివిదానాలు రూపొందిస్తూ రుద్రంగి మండలకేంద్రంలో సర్ లెవల్ ఏజెంట్లతో ఆదివారం చల్మెడ లక్ష్మీనరసింహారావు సమావేశం నిర్వహించారు. బూత్ లెవల్ ఏజెంట్ల సర్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పోలింగ్ బూత్ ఏజెంట్లు మరియు సభ్యులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలోని 7 పోలింగ్ బూత్ ఏజెంట్లు, పార్టీ సభ్యులతో చల్మెడ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర, సర్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులేని విధంగా రూపొందించే అంశాలపై సమగ్రంగా వివరించారు. అలాగే సర్ కార్యక్రమంపై ఎలాంటి అపోహలకు తావు లేకుండా, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో బూత్ లెవల్ ఏజెంట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు. .

బూరుగుపల్లి గ్రామ ఆలయ అభివృద్ధి కమిటీ నియామకం

బోయిన్‌పల్లి మండలం,(ప్రభాతవార్త) బూరుగుపల్లి గ్రామంలోని ఆలయ అభివృద్ధి, నిర్వహణ మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించే లక్ష్యంతో గ్రామ పెద్దలు, భక్తులు గ్రామస్థుల సమక్షంలో నూతన ఆలయ అభివృద్ధి కమిటీని ఎన్నుకోన్నారు.చైర్మన్ గా కొలుపుల వేణు వైస్ చైర్మన్ గా బరిగే రమేష్ కోశాధికారి గా పులి చంద్రప్రధాన కార్యదర్శి సురుగు నాంపల్లి గౌరవ అధ్యక్షులు పెంచాల సౌమ్య మహేష్ ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులు(డైరెక్టర్లు)కల్లేపల్లి రవి గాజర్ల శ్రీనివాస్ గౌడ్‌బోయిని వేణు యాదవ్ సుద్దాల మోహన్ కుంబార్కర్ నరేష్ గంగిపల్లి రాజశేఖర్ కారంపురి తిరుపతి సావనపల్లి గోపి గొడుగు వెంకటేష్ సార్ల సతీష్ దూర్నెట్టి ఆంజనేయులు కల్లేపల్లి శంకర్ ఈ కమిటీ ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక వైభవం, పరిశుభ్రత, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో విశేష కృషి చేస్తుందని గ్రామానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.



సింగరేణి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న

రామగిరి ప్రభాతవార్త



సింగరేణిలోని నర్సరీ కార్మికులకు ఉపాధి కల్పించాలని సులబ్ కార్మికుల పెండింగ్ వేతనాలు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనే డిమాండ్ తో ఈ నెల 31 తేదీన హైదరాబాద్ లోని సింగరేణి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. సింగరేణిలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా 11 ఏరియాల లో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కల పెంపకాన్ని చేస్తున్న సింగరేణి యాజమాన్యం ఇందులో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి చట్టబద్ధ హక్కులు అమలు చేయకపోవడం ఇట్టి విషయాలపై సంబంధిత కాంట్రాక్టర్స్ హైకోర్టు వెళ్లడం వల్ల కార్మికులకు ఉపాది లేక రోడ్ పాలయ్యారని ఇదే యాజమాన్యం గతంలో చట్టబద్ధ హక్కులు కనీస వేతనాలు అమలు చేస్తామని సర్కులర్ జారీ జరిచేసినప్పటికీ నేటికీ హక్కులు అమలు కాని పరిస్థితి ఉందన్నారు. చివరకు సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మికులను పని లేకుండా పోతుందని సింగరేణి వ్యాప్తంగా 213 సులబ్ లో పనిచేస్తున్న కార్మికులకు నేటికీ నాలుగు నెలల వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదని అలాగే కార్మికులకు సింగరేణి యాజమాన్యం 32 నెలల డి.ఏ. డబ్బులు చెల్లించడం లేదనీ వీరికి ఎలాంటి చట్టబద్ధ హక్కులు అమలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ కార్మికుల విషయాలపై యాజమాన్యం నిరక్ష్యం వైఖరి నిరసనగా ఈ రెండు రంగాల కార్మికుల సమస్యలపై హైదరాబాద్ సింగరేణి భవన్ ముట్టడి కార్యక్రమనికి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింగరేణి వ్యాప్తంగా ఉన్నటువంటి నర్సరీ కార్మికులు, సులబ్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మంథని ముత్తారం సమగ్ర ఓటర్ ప్రత్యేక

సవరణ(ఎస్ఐఆర్) ఇన్చార్జిగా గాండ్ల మోహన్

రామగిరి ప్రభాతవార్త



ముత్తారం మండలం సమగ్ర ఓటర్ ప్రత్యేక సవరణ ఇంచార్జి గా కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్‌ను పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ నియమించారు. ఏఐసీసీ ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమాన్ని దేశంలోనే ప్రతిష్టాత్మకంగా తీసుకొని అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కు కోల్పోకుండా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొని పార్టీ బి ఎల్ ఏ లు కార్యక్రమంలో పాలుపంచుకొని బూతులోని ఓటర్లు ప్రభుత్వం ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించి ఫారమ్స్ నింపి ఆన్లైన్ చేయడంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు నాయకులు కార్యకర్తలు బిఎల్ఎలు పాలుపంచుకొని 100శాతం ఈ ప్రోగ్రాం ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఇన్చార్జిగా నియమించడం జరిగింది. తనకు కల్పించిన ఈ అవకాశం పట్ల పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తానని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

-అమర జవాన్ల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత

-క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్

రామగిరి ప్రభాతవార్త



కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో రామగిరి మండల కేంద్రంలో ఆదివారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అమర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అమర జవాన్ల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. దేశ సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ దేశం కోసం పోరాడిన సైనికుల ధైర్యసాహసాలు, దేశభక్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.వీర జవాన్ల త్యాగాలను స్మరించుకోవడం, వారి కుటుంబాలను గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అవసరమని, దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికుల త్యాగాలను మనం ఎప్పటికీ మరువకూడదని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ మొల్మూరి శ్రీనివాస్, మేకల మారుతి యాదవ్, కోశాధికారి టి.వి. సురేష్ బాబు, క్లబ్ చైర్‌పర్సన్ గంట వెంకట రమణ రెడ్డి, బుద్ధార్తి బుచ్చన్న పటేల్, ఐఎన్టి యుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తోట చంద్రయ్య, కొప్పుల సునీల్, ఓరె మల్లయ్య, జానీ, నజీమ్, సదానందం, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

దోస్త్ మేరా దోస్త్...!

-ఆపదలో ఉన్న స్నేహితునికి అర్థిక సహాయం చేసిన మిత్రబృందం

మంథని ప్రభాతవార్త:



పూర్వ విద్యార్థుల బంధం ఎంత బలమైనదో మరోసారి రుజువు చేశారు మంథని పట్టణంలోని 1988-89 ఎస్.ఎస్.సి బ్యాచ్ విద్యార్థులు. తమ సహవిద్యార్థి మోహన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసిన వెంటనే "మంత్రపురి చేయూత" బృందం స్పందించింది. బ్యాచ్ మిత్రులందరూ ఏకమై రూ. 1,06,500 ఆర్థిక సహాయాన్ని సమీకరించి అతనికి ఆదివారం అందజేశారు. వేర్వేరు ప్రాంతాల్లో, వేర్వేరు వృత్తుల్లో ఉన్నప్పటికీ ఈ బ్యాచ్ సభ్యులు ఎప్పుడూ అనుసంధానంగా ఉంటారు. అవసరంలో ఉన్న సహవిద్యార్థికి అండగా నిలవడంలో "మంత్రపురి చేయూత" బృందం పేరుగాంచింది. ఈ సహాయం వెనుక ఉన్నది కేవలం డబ్బు కాదు, బలమైన స్నేహం, సామూహిక స్ఫూర్తి, ఒకరి పట్ల ఒకరికి ఉన్న బాధ్యత అని బ్యాచ్ సభ్యులు తెలిపారు. పాఠశాల రోజుల జ్ఞాపకాలను ఇలా అర్థవంతమైన సహాయంగా మార్చడం ద్వారా వారు సమాజానికి కూడా మంచి సందేశం ఇచ్చారు. "మంత్రపురి చేయూత" స్ఫూర్తితో భవిష్యత్తులోనూ అవసరమైన వారికి తోడ్పాటు అందించడానికి సిద్ధంగా ఉన్నామని 1988-89 బ్యాచ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఒక పాఠశాల బ్యాచ్ చూపిన ఈ ఐక్యత, పూర్వ విద్యార్థులందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో నన్నే గారి రాము, కొమురోజు మధుకర్, చిలప్ప గారి చందు, చొప్పకట్ల రాము, గీట్ల, భరత్ రెడ్డి, దాసరి కోటయ్య, బొబ్బిలి శ్రీధర్, గజ్జెల్లి శ్రీనివాస్, పెండెం నరేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీటిసి

రామగిరి ప్రభాతవార్త

మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు సహోదరి సువర్ణ వనమాల ఇటీవల అనారోగ్యం తో మంథనిలోనీ వారి స్వగృహంలో మృతి చెందగా మాజీ జెడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్ వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు.వనమాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



మంథని వార్త



ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ లేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

మాజీ ఎంపీపీ, లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమోళి ఆరోపణ

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ లేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ముత్తారం మాజీ ఎంపీపీ, లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమోళి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని వైద్యశాలలో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ అమరేందర్ రావు గత 20 రోజుల క్రితం సెలవుపై వెళ్లారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు ఇక్కడ మరొక వైద్యుడిని నియమించకపోవడం వల్ల రోగులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సీజనల్ వ్యాధులతో తీవ్రంగా బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యం అందక అవస్థలు పడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి ముత్తారం ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుడిని నియమించాలని కోరారు. అలాగే మండలంలోని గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులు తీవ్రం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అత్తే చంద్రమోళి డిమాండ్ చేశారు.

గౌరమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

మంథని ప్రభాతవార్త:



మంథని మాజీ ఉపసర్పంచ్ హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్ మాతృమూర్తి ఇనుముల గౌరమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. మంథని పట్టణం ఉస్మాన్పుర లోని ఇనుముల సతీష్ నివాసంలో తల్లి గౌరమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్‌కు మనోధైర్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, కౌన్సిలర్ పెంటరి రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయిలి శ్రీనివాస్, మంథని టౌన్ బీసీ సెల్ నాయకులు బండారి ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, అజీమ్ ఖాన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్, మాజీ కౌన్సిలర్ వి.కె. రవి, మాజీ వార్డు సభ్యులు ఆకుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కపాక సదయ్య, మేడ రాజయ్య, మబ్బు తిరుపతి, తాటి శ్రీధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో ఘనంగా దిష్టికుంభం

- పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

ఆషాడ మాసం సందర్భంగా వేములవాడ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో దిష్టికుంభం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిష్టికుంభం కార్యక్రమం కేవలం ఆచారం మాత్రమే కాదని, సమాజమంతా సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలనే సంకల్పానికి ప్రతీక అని అన్నారు. సుమారు 55 సంవత్సరాల క్రితం వెంకటమ్మ అనే మహిళ ప్రారంభించిన దిష్టికుంభం కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం



నిరంతరాయంగా కొనసాగించడం అభినందనీయమని కొనియాడారు. ఈ ప్రాంత ప్రజలందరికీ ఎలాంటి అపశకునాలు, కీడు జరగకుండా, దిష్టి తొలగి సర్వత్రా శుభం కలగాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

దిష్టికుంభ కార్యక్రమంలో పాల్గొన్న చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని మహాలక్ష్మి అమ్మవారికి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాదిష్టి కుంభ కార్యక్రమంలో బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, సీనియర్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, పట్టణ మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిర చందు, జోగిని శంకర్, నాయకులు కొండ నర్సయ్య, అంజద్ పాషా, జంగిటి సంజీవ్, పోతు అనిల్



కుమార్, మంత సందీప్, పబ్బ మహేష్, గజ్జల రమేష్, ప్రేమ్‌చారి, రాకేష్, సాయిపటేల్, మణికంఠ, గుడిసె దేవరాజు, బొల్లం దేవరాజు, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు, ఆర్యవైశ్య నాయకులు మాడిశెట్టి కృపాల్, చేపూరి రవీందర్, పైడి శ్రీనివాస్, చీకోటి శ్రీహరి, నాగరాజు, కొమ్ము నటరాజ్ తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50,116 విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్‌పల్లి శ్రీ మడేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి రూ.50,116 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు వనపర్తి గంగయ్య, పొన్నాల మోహన్, మాజీ ఉప సర్పంచ్ చింతలతాడం మల్లయ్య, వనపర్తి మల్లేశం, కొన్నాల రఘుపతి, వనపర్తి జగన్, పొన్నాల మల్లేశం, రజక సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, అడ్వకేట్ గుడిసె సదానందం, మ్యాకల శ్రీనివాస్, నల్ల సతీష్ రెడ్డి,విక్కుర్తి సాయిబాబు, మిట్టపల్లి అనిల్, గుడిసె అనిల్, గుడిసె పురుషోత్తం, బండ మహేందర్, గుడిసె దాసు, బండి అనిల్, నాగి సంతోష్ తదితరులున్నారు.

గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో మొక్క నాటిన మల్లరపు చెందు

బోయిన్‌పల్లి/ (ప్రభాత వార్త)

మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా బోయినీపల్లి మండలం అనంతపల్లి గ్రామంలోని వారి వ్యవసాయ క్షేతంలో కుటుంబ సభ్యులతో కలిసి మొక్క నాటిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లరపు చెందు ఈ సందర్భంగా మాట్లాడుతూ నా జన్మదినన్ని పురస్కరించుకోనీ మా కుటుంబ సభ్యులతో కలిసి మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పాల్గొని మా వ్యవసాయ క్షేతంలో మొక్క నాటడం జరిగింది పర్యావరణ పరిరక్షణలో భాగంగా భావితరాల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అలవాల రాజయ్య జాగిరి రామస్వామి గడ్డం రమేష్ ప్రశాంత్ దుబ్బాక మేదన్ష్ కన్నం జస్వంత్ ఆదిత్య వర్షిత్ గణేష్ సిద్దు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ పాల్గొన్నారు.



స్పీడ్ స్కేటింగ్ పోటీల్లో నర్సింగాపూర్ చెందిన విద్యార్థి

చందుర్తి / ప్రభాతవార్త



హైదరాబాదులో ఇందిర పార్క్ వేదికగా ఆదివారం స్కేటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ ఇంటర్ స్కూల్ స్పీడ్ స్కేటింగ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ పోటీల్లో ఆర్మీ పబ్లిక్ స్కూల్ లో విద్యనభ్యసిస్తున్న చందుర్తి మండలం నర్సింగాపూర్ చెందన పెరుక స్నేహిత్ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకం సాధించాడు. ప్రముఖ జాతీయ రోలర్ హాకీ క్రీడాకారుడు, సీనియర్ స్కేటింగ్ కోచ్ మహమ్మద్ జునైద్ వద్ద శిక్షణ పొందుతూ ఈ విజయం సాధించాడు. పెరుక స్నేహిత్ ప్రముఖ కవి, రచయిత, అనువాదకుడు, భారత సైన్యంలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ డా. పెరుక రాజు కుమారుడు.స్నేహిత్ సాధించిన ఈ విజయంపై ఆర్మీ పబ్లిక్ స్కూల్, గోల్కొండ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కోచ్ శ్రీ మహమ్మద్ జునైద్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

లింగ దేవి కుంటపై కొబ్బరి చెట్లు నాటిన బూరుగు పల్లి గ్రామస్తులు

బోయిన్ పల్లి(ప్రభాత వార్త)



బోయిన్‌పల్లి మండలంలోని బూరుగు పల్లి గ్రామంలో లింగాదేవి కుంట పై పెద్ద ఎత్తున ఇరువైపుల కొబ్బరి చెట్లను గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్,ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య ఆధ్వర్యం లో నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని చెరువుల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం కోసం, భవిష్యత్ లో కొబ్బరి పెంపకాన్ని పెంచడం కోసం దీనిని ప్రారంభించి నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి డి సి ఎల్ స్టోర్ ఏ డీ ఈ కొలుపుల రాజు, పెరుక మల్లారెడ్డి , వార్డు సభ్యులు పెరుక గౌతమీ మహేష్, కొలు పుల మల్లేశం, బరిగే రాధా రమేష్ ,వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

బతికపల్లి పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడిగా తిరుపతి

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామ పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా బింగి తిరుపతి 122 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆదివారం నిర్వహించిన సంఘం ఎన్నికల్లో ఆయన ఘన విజయం సాధించగా, ప్రధాన కార్యదర్శిగా స్వర్గం సత్తయ్య, కోశాధికారిగా నల్ల మహేష్, ఉపాధ్యక్షుడిగా కోమాకుల రమేష్, సంయుక్త కార్యదర్శిగా పెంట రామకృష్ణ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, ఐక్యత కోసం కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని మాజీ అధ్యక్షుడు ఎలగొండ వెంకటరమణ, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల గంగమల్లేశం, మండల కార్యవర్గ సభ్యులు బోగ గోపీకృష్ణ, అందే వెంకటేశం, గాలిపెల్లి సత్తయ్య అభినందించి, వారి పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షి ంచారు.

ఘనంగా రిజర్వేషన్ డే నిర్వహణ

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండల కేంద్రంలో ఆదివారం రిజర్వేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం పెగడపల్లి మండల శాఖ అధ్యక్షుడు బాలే అంజయ్య మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి రిజర్వేషన్లే ప్రధాన కారణమని అన్నారు. రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ సేవలను స్మరించుకుంటూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల మేరకు రిజర్వేషన్లను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తూరి బాబు, అరవెల్లి నారాయణ, అరవెల్లి రాకేష్, బొమ్మెన నర్సయ్య, కొత్తూరు మల్లయ్య, ఎలగందుల విష్ణు, ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి ఆలయంలో ముగిసిన అఖండ భజన

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలోని మహాలక్షి మ్మ అలయంలో తొలి ఏకాదశి సందర్భంగా శనివారం ప్రారంభించిన 24 గంటల పాటు నిర్విరంగా కొనసాగిన అఖండ భజన కార్యక్రమం ఆదివారం ఉదయం ముగిసింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి సత్తయ్య, మండల అర్యవైశ్యసం ఘం అధ్యక్షుడు బాశెట్టి భాస్కర్, ఆలయ కమిటీ అధ్యక్షులు మోతే బాబు.సాదు సజ్జన మండలి సభ్యులు మేడిశెట్టి రాజు, బాశెట్టి మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు.



భక్తుల నుంచి వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

◗ వేములవాడ ఈవో ఎల్.రమాదేవి

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కళ్యాణ కట్టల్లో భక్తుల నుంచి నగదు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వేములవాడ ఈవో ఎల్.రమాదేవి హెచ్చరించారు. నగదు వసూళ్లకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంపై దేవస్థానం స్పందించారు. గత రెండు, మూడు రోజులుగా కళ్యాణ కట్టల్లో విధులు నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణులు భక్తుల వద్ద నుంచి నగదు అడుగుతున్నారంట సామాజిక మాధ్యమాల్లో వీడియోలు ప్రచారంలోకి రావడం వల్ల దేవస్థానం ప్రతిష్టకు భంగం కలుగుతోందని పేర్కొన్నారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయకుండా నేరుగా దేవస్థానం కార్యాలయంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే తగిన విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ కట్టల్లో విధులు నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణులను ఈవో తన కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు డిమాండ్ చేయరాదని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతమైతే బాధ్యులపై చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ ఈవోలు జయకుమారి, నాగుల మహేష్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, రాజేందర్, ఆలయ ఉద్యోగులు, నాయీబ్రాహ్మణులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల ఆకస్మిక దాడి

17మంది అరెస్టు.. లక్ష 96వేల రూపాయలు స్వాధీనం..

పట్టుబడ్డ వారిలో పలువురు ప్రజాప్రతినిధులు

జమ్మికుంట/ హుజురాబాద్ , ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడానికి చేస్తున్న ప్రయత్నాలలో రాష్ట్రంలో జూదాన్ని అరికట్టడం.. మత్తుపదార్థాలలో గుట్కా, ఖైనీ, గంజాయి, హేరైన్ లాంటి మాధక ద్రవ్యాలను ఎక్కడ పొడచూపకుండా అరికట్టడానికి రెండన్నర సంవత్సరాలుగా చేస్తున్న కృషికి కరీంనగర్, పాత జిల్లా హన్మకొండ జిల్లా సరిహద్దుల్లోని ఎల్కతుర్తి మండలం సూరారం పరిసర ప్రాంతంలో గత ఆరు మాసాలుగా పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పడుతున్నాయి. శనివారం రాత్రి 9గంటల ప్రాంతంలో ఎల్కతుర్తి పోలీసులకు ఉన్న పక్కా సమాచారంతో సూరారం గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్‌లో చాలా కాలంగా పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో నిఘా పెట్టిన పోలీస్ యంత్రాంగానికి ఆ రాత్రి వేళ పక్కా సమాచారం అందడంతో స్టేషన్ హౌస్ ఆఫీసర్ నర్సింహారావు, పోలీస్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై ఆకస్మికంగా దాడి చేసారు. ఈ దాడిలో 17మంది పేకాట రాయుళ్లు పట్టుబడగా, వారి నుండి లక్ష 96వేల రూపాయలు, 19 సెల్‌ఫోన్‌లు, నాలుగు కార్లు, ఒక మోటర్ బైక్, పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. 17మందితో పాటు ఫంక్షన్ హాల్ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పులి రమేష్, ఎస్సై నర్సింహారావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఎల్కతుర్తి ప్రాంతంలో గత ఆరు మాసాలుగా ఈ ప్రాంతంలో పలుచోట్ల హుజురాబాద్, జమ్మికుంట, పెద్దపల్లి, జనగాం, వేలేరు, హన్మకొండ అనేక ప్రాంతాల నుండి పేకాట రాయళ్లు ఈ ప్రాంతానికి లక్షలు, వేలల్లో పేకాట అడుతున్నట్లు పోలీసులకు సమాచారం ఉంది. కొత్తగా ఫంక్షన్‌హాల్ నిర్మాణం కావచ్చిన ఫంక్షన్ హాల్ యజమాని ఈ పేకాట స్థావరాలకు సూత్రదారి, పాత్రదారిగా చాలా కాలంగా వ్యవహరిస్తున్నట్లు వెల్లడిస్తున్నాయి. పట్టుబడిన వారిలో హుజురాబాద్ పట్టణానికి చెందిన అనేక మంది ప్రజాప్రతినిధులు ఉండడం చర్చానీయాంశంగా మారింది. రాజకీయ పార్టీల వేట్ కాలర్ నేతలుగా కొనసాగడం చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడడం, కోట్లాది రూపాయల ఆస్తులు కూడబెట్టడం, ఇక్కడ ప్రజాప్రతినిధులుగా చాలమణి అవుతున్న వారికి రివాజ్‌గా మారింది. గతంలో హుజురాబాద్ పట్టణంలో తన సొంత నివాసంలో పేకాట అడుతూ పలువురు పట్టుబడ్డారు. రాజకీయంగా పలుకుబడి ఉందన్న ధీమాతో ఏం చేస్తున్న నడుస్తుందన్న భరోసాతో ఒకరిద్దరు నాయకులు గత 15సంవత్సరాలుగా ఇదే పేకాట రంగంలో ఆరితేరుతున్నారు. పోలీసులు వచ్చే సమయంలో పేకాట స్థావరం నుండి పారిపోయిన ఆ ముగ్గురు ప్రజాప్రతినిధులు ఎవరు అన్నది..? ఎల్కతుర్తి, హుజురాబాద్ ప్రాంతంలో చర్చోపచర్చలు జరుగుతున్నాయి.

పేకాట స్థావరంపై పోలీసుల ఆకస్మిక దాడి

హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయ పార్టీల నేతలుగా చలామణి అవుతూ, పలు ప్రాంతాలను పేకాట అడ్డాలుగా మార్చుకుని జూదాన్ని ప్రోత్సాహిస్తున్న ఆ నేత తీరుతెన్నులపై గడిచిన 12 సంవత్సరాల కాలంలో ఎన్ని సార్లు పేకాట అడుతూ పట్టుబడ్డారు... హుజురాబాద్ పట్టణంలో ఎక్కడెక్కడ పేకాట స్థావరాలను నడిపారు. నిన్నమొన్నటి వరకు పేకాట స్థావరంగా నడిపిన ఓ మిని ఫంక్షన్ హాల్ పేకాటకు నిరాకరించి, లాడ్జీగా మార్చడంతో ఈ పేకాటబాబులు ఎల్కతుర్తి ప్రాంతానికి అడ్డాలు మార్చినట్లు పోలీసుల ఇంటలిజెన్స్ వర్గాల విచారణలో వెల్లడైంది. గతంలో ఆ నేత ఇంటిలో పేకాట ఆడుతూ పట్టబడ్డ వారి వివరాలను, ఆ నేతపై కేసు నమోదు అయిందా..? కాలేదా..? అన్న అంశాలను పోలీస్ వర్గాలు ఆరాతీస్తున్నాయి. కరీంనగర్, హన్మకొండ జిల్లాల పోలీస్ ఉన్నాతాధికారులు పేకాట స్థావరాలను ఏర్పాటు చేసి జూదాన్ని ప్రోత్సాహిస్తున్న ప్రజాప్రతినిధులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎల్కతుర్తి, హుజురాబాద్ ప్రాంతాలకు చెందిన ప్రజలు పోలీసులను డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా మహంకాళి అమ్మ బోనాలు

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి, జి.వి.ఆర్,

మానకొండూర్,ప్రభాతవార్త : మానకొండూరు మండల కేంద్రంలో మహంకాళి అమ్మ బోనాల పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆషాడ మాసం సందర్భంగా ప్రతి యేట మహంకాళి అమ్మ కు గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు బోనాలు చేపట్టడం ఆనవాయితిగా కొనసాగుతుందన్నారు. గ్రామంలో ప్రతి ఇంట బోనాలు చేపట్టి డప్పు చప్పులతో ముదిరాజుల విన్యాసాలు, డీజే చప్పులతో ర్యాలీగా బయలుదేరి దేవాలయానికి చేరుకొని బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, బిఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు జీవి రామకృష్ణారావు, గ్రామ సర్పంచ్ వర్షిని శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ సాయి శ్రీ, మాజీ ఎంపీటీసీ మమత మధు పాల్గొని గ్రామ ప్రజలను మహంకాళి అమ్మ చల్లగా చూడాలి తల్లి అంటూ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గనికంటి సంపత్, జేరిపోతుల సునీల్, రోడ్డ అంజయ్య, కొండ్ర సురేష్, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



కాలుష్యం కోరల్లో కోనేరుపల్లి

◆బొగ్గుల తయారీ మండితో ఇబ్బందుల్లో ప్రజలు

◆అనుమతులు లేకున్నా కొనసాగుతున్న మండి

◆అనారోగ్యం పాలవుతున్న ప్రజలు

చొప్పదండి,ప్రభాతవార్త:




కరీంనగర్ జిల్లా కేంద్రానికి పూత వేటులో చొప్పదండి మండల పరిధిలోని కోనేరుపల్లి గ్రామంలో బొగ్గులను తయారు చేసే కట్టెల మండి ని ఏర్పాటు చేసుకొని గత రెండు సంవత్సరాలకు పైగా అక్రమార్కులు నిర్వహిస్తుండడంతో విపరీతమైన పొగ ఇళ్లలో చేరి గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుండడమే కాకుండా ప్రాణాంతక వ్యాధులు వచ్చేందుకు సంకేతాలు ఇస్తున్న ఏ అధికారి కూడా పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు రెండు సంవత్సరాల క్రితం ఒక వ్యక్తి అనుమతులు తీసుకొని కట్టెల మండి ఏర్పాటు చేసుకొని కాల్చుతూ బొగ్గుల తయారీ కేంద్రంగా ఏర్పాటు చేసుకున్నాడు. అయితే గ్రామస్తులు గత రెండు సంవత్సరాల క్రితం నుండి ఫిర్యాదులు చేస్తూ వస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రి వేళల్లో బొగ్గును తయారు చేసేందుకు కట్టెల మండేలను ఏర్పాటు చేసుకొని నిప్పు పెట్టి కాల్చుతుండడంతో రాత్రి వేళ తోపాటు తెలతెలవారగానే పొగ అంతా గ్రామాన్ని చుట్టి ముట్టడం మే కాకుండా, ఇళ్లలోకి చేరడంతో గ్రామస్తులు ముఖ్యంగా చిన్నపిల్లలు ఇప్పటికే శ్వాస కోశ వ్యాధుల బారిన పడే సంకేతాలు ఇస్తున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకున్నా బొగ్గుల తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తుండడం పట్ల ప్రజలు ఇప్పటికే ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సదరు వ్యక్తి యదేచ్ఛగా బొగ్గుల తయారీని కొనసాగిస్తుండడం గమనార్హం. ప్రాణాంతక వ్యాధులు క్యాన్సర్ లాంటివి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో ప్రజలు మానసికంగా క్షోభను అనుభవిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వీటిపై దృష్టి సారించి ఇలాంటి తయారీ కేంద్రాలను తక్షణమే మూసివేసి సదరు వ్యక్తులపై కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజలను కాపాడాలని కోనేరుపల్లి ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

పోచమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొన్న

బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి భోగ శ్రావణి ప్రవీణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల ప్రజలను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడే చల్లని తల్లులు "గ్రామ దేవతలు" పోచమ్మ, మహాలక్ష్మమ్మ, తాతమ్మ, ఎల్లమ్మ, దుర్గమ్మ లకు ఆషాడ మాసం సందర్భంగా దర్శించుకుని మొక్కులు చెల్లించిన బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి గ్రామదేవతల జగిత్యాల పట్టణంలోని విద్యనగర్ మైసమ్మ గడ్డ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మైసమ్మ మరియు పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్. బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో నాయకులు కౌట్టి తిరుపతి,పుష్ప రెడ్డి,సూదుల ఉమారాణి మరియు మైసమ్మ గడ్డ అసోసియేషన్ సభ్యులు స్థానిక వార్డ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల పట్టణంలోని మేరు సంఘం వారి ఆధ్వర్యంలో ఆషాడ మాస సందర్భంగా నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణిఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు మేరు సంఘం కుల సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 6 వ వార్డులో..జగిత్యాల్ పట్టణంలోని స్థానిక 6వ వార్డు లో ఆషాడ మాస సందర్భంగా నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో స్థానిక 6వ వార్డ్ కౌన్సిలర్ కోరుకంటి రాము మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.డబల్ బెడ్ రూమ్ కాలనీలో.. జగిత్యాల్ అర్బన్ కాలనీ నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఆషాడ మాస సందర్భంగా పోచమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరేందర్, పవన్ సింగ్,సత్యం,కిషన్,సాయి మరియు డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





33వవార్డు, పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

-కౌన్సిలర్ బి.అజయ్ సారథి రెడ్డి

మహబూబాబాద్ టౌన్,జూలై26,ప్రభాతవార్త:

మున్సిపాలిటి పట్టణ అభివృద్ధి,33వ వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తానని కౌన్సిలర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. ఆదివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త సమీకృత కూరగాయల మార్కెట్ వినియోగంలోకి తేవడానికి వివిధ దశలుగా ఆందోళనలను నిర్వహించి ప్రజాక్షేత్రంలో మున్సిపల్ సమావేశంలో, కలెక్టర్ కార్యాలయంలో ఆందోళనలు నిర్వహించి ప్రజాప్రతినిధుల అధికారుల సహకారంతో వినియోగంలోకి తీసుకొచ్చారని కొనియాడుతూ కూరగాయల మార్కెట్ వ్యాపారస్థులు స్థానిక 33వ వార్డు కౌన్సిలర్, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డిని ఘనంగా సన్మానించారు. అజయ్ సారథి రెడ్డి లాంటి ప్రజానేత మాకు కౌన్సిలర్ గా ఉండడం అదృష్టం అని మార్కెట్ వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ 33వ వార్డులో గల మార్కెట్ అభివృద్ధికి పోరాటాలు చేశామని భవిష్యత్తులో ఇంకా వ్యాపారస్తుల కోసం ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తామని అదేవిధంగా గాంధీ



పార్క్ అభివృద్ధికి అంబేద్కర్ భవన్ అభివృద్ధికి కృషి చేస్తానని ముఖ్యంగా ఓసి క్లబ్ మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగపడే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎల్లవేళలా 33వ వార్డు, పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉద్యమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ వ్యాపారులు, నేతలు ఈసగాని కుమార్, మేదరమెట్ల వెంకట్రావు, చీకటి తిరుమలేష్, రాంబాబు, శ్రీను, పెరుగు కుమార్, నీలం వెంకటేశ్వర్లు, కవిత, బిక్కీ, సాయి, యూసుఫ్, జమేల్, కూరగాయల వ్యాపారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షునిగా వేణుగోపాల్‌రెడ్డి ఏకగ్రీవం

కురవి,జూలై26,ప్రభాతవార్త:



కురవి మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షునిగా మొగిలిచర్ల గ్రామ సర్పంచ్ నూకల వేణుగోపాల్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం సమక్షంలో నూకల వేణుగోపాల్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌నాయక్, వీరభద్రస్వామి ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్, జిల్లా సెక్రటరీ బాదావత్ రామునాయక్, టీపీసీసీ డాక్టర్స్ విభాగం జనరల్ సెక్రటరీ డాక్టర్ వీరన్ననాయక్, మండల నాయకులు కరుణాకర్, సర్పంచ్‌లు నాగార్జున, నీలం వెంకన్న, కవితసుధాకర్, నాగన్న, శిరీషమధు, ప్రవీణ్, గోపానాయక్, స్వరూప్ హరిలాల్, శివలాల్, గౌతమివెంకన్న, జామ, నీలామంగిలాల్, కమిలి, రమేష్, నరేందర్, లాలూసింగ్, రోజానాగేష్, బిక్కు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మిత్రునికి కుటుంబానికి చేయూత

చిన్నగూడూరు,జూలై26,ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన మాచర్ల వినయ్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న 2010సంవత్సరానికి చెందిన పదొవ తరగతి స్నేహితులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. స్నేహితుని కుటుంబ సభ్యులకు రూ.20వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రమేష్, సోమన్న, మధు, రాజశేఖర్, గాడిపెల్లి యాకన్న, చిత్తారి నరేష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఐపీ పెట్టిన దివ్య ఫెర్టిలైజర్ యజమాని..! లబోదిబోమంటున్న రైతులు..!

బయ్యారం,ప్రభాతవార్త,జులై 27:బయ్యారం మండలం గంధంపల్లి పంచాయతీ పరిధిలో దివ్య ఫెర్టిలైజర్ యజమాని ధారావత్ శేఖర్ ఐపి పెట్టినట్లు సమాచారం.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఐపీ పెట్టిన నిర్వాకుడు మండలంలోని కోయగూడెం పంచాయతీలోని చుంచుబండం తండాకు చెందిన నివాసి.ఇతను మండలంలో రైతుల నుండి కొన్ని సంవత్సరాలుగా మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి వ్యాపారం నిర్వహిస్తుండేవాడని సమాచారం.వ్యాపారం కోసం సుమారుగా 54 మంది వద్ద సుమారు 2 కోట్ల 69 లక్షల రూపాయలు అప్పులు చేశాడు.వ్యాపారంలో నష్టాలు వచ్చాయని ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఐపి పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం.దీంతో దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు ఆదుకునే వారి కోసం దీనంగా చూస్తున్నారు.ఈ నేపథ్యంలో అన్నదాతలు ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



అధిక ధరలకు వ్యవసాయ ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు

-మండల వ్యవసాయ అధికారి కె.రాజు

బయ్యారం,ప్రభాతవార్త,జూలై26:



బయ్యారం మండల పరిధిలో రైతులకు ఎరువులు,విత్తనాలు, పురుగు మందులు, వ్యవసాయ ఉత్పత్తులు తప్పనిసరిగా గరిష్ట చిల్లర ధర ప్రకారమే విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి కె.రాజు తెలిపారు.వ్యవసాయ శాఖకు అందిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో విచారించి,సంబంధిత దుకాణాల్లో బిల్లులు,స్టాక్ రిజిస్టర్లు,విక్రయ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఎవరైనా ఎంఆర్పి కంటే అధిక ధరలకు వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించినట్లు నిర్ధారణ అయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రైతులు వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని,ఏవైనా అక్రమాలు, అధిక ధరల వసూళ్లు,ఇతర అవకతవకలు గమనించిన వెంటనే సమీప వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

దంచి కొట్టిన వాన

వేములవాడ రూరల్ : ప్రభాతవార్త

వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో కురిసిన భారీ వర్షం రైతుల ముఖాల్లో ఆనందం వెల్లువెరిసింది గత కొంతకాలంగా వర్షం కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలకు తాజా వర్షం ఊరటం ఇచ్చింది పొలాల్లోకి మీరు చేరడంతో సాగు పనులు మరింత వేగం పుంజుకున్నాయి మండలంలోని పలు ప్రాంతాల్లో రైతులు ఇప్పటికే పొలం పనుల్లో నిమగ్నమయ్యారు వర్షం సమృద్ధిగా కురవడంతో భూమిలో హేమ పెరిగి పంటల సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి ముఖ్యముగా వరి పత్తి తదితల పంటల సాగుపై రైతుల్లో ఆశలు చిగురించాయి

మరణించాలనుకున్న వ్యక్తికి పునర్జన్మనిచ్చిన పోలీసులు

ధర్మపురి,ప్రభాతవార్త.



కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా, ధర్మపురి పోలీసులు అడ్డుకొని తనకు పునర్జన్మని ఇచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి మండలం,జైన గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపం చెందాడు. దాంతో తాను ఆత్మహత్య చేసుకుంటానని తన భార్య సెల్ ఫోన్ కు మెసేజ్, ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. మెసేజ్ ను చూసిన తన భార్య వెంటనే ధర్మపురి పోలీసులకు సమాచారం అందించింది.దాంతో స్పందించిన సీఐ రాం నర్సింహారెడ్డి వెంటనే ఎస్ఐ మహేష్ కు విషయాన్ని వివరించి,గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా సదరు బాధితుడు రాయపట్నం గోదావరి తీరాన ఉన్నట్టు గమనించిన ఎస్సై , తమ సిబ్బందితో కలిసి రాయపట్నం గోదావరి వంతెన వద్దకు చేరుకున్నారు. వంతెన పైనుండి నదిలో దూకడానికి యత్నిస్తుండగా పోలీసులు అడ్డుకొని సదరు వ్యక్తి ప్రాణాన్ని కాపాడారు. అనంతరం అతనికి కౌన్సిలింగ్ ఇచ్చి, కుటుంబ సభ్యులకు అప్పగించారు.

డాక్టర్ సురేష్ కుమార్‌ను పరామర్శించిన అడువల జ్యోతిలక్ష్మి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తాటిపాముల చిన్న గంగారం ద్వాదశ దినకర్మ హాజరైన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మ ణ్ వారి కుమారులు డాక్టర్ తాటిపాముల సురేష్ కుమార్ మరియు వ్యాపారవేత్త వినోద్ కుమార్ కలిసి వారికి సానుభూతి తెలిపారు. వెంట ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు

వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

-గిరిపురం రైతు వేదికలో 27నుంచి29 వరకు విత్తన మేళ

మరిపెడ,జూలై26,ప్రభాతవార్త:

వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయడానికి అనుకూలమైన ఆరుతడి పంటలను ప్రోత్సహించే ఉద్దేశంతో మరిపెడ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గిరిపురం రైతు వేదికలో జూలై 27 నుంచి 29వ తేదీ వరకు విత్తన మేళా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు.విత్తన మేళాలో పెసర, కంది, మినుము, వేరుశెనగ తదితర ఆరుతడి పంటల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవడం ద్వారా రైతులు సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు, వర్షాభావం వల్ల కలిగే నష్టాలను కొంతవరకు అధిగమించే అవకాశం ఉంటుందని తెలిపారు.రైతులు విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. విత్తనాల పొందడమే కాకుండా పంటల ఎంపిక, సాగు యాజమాన్య పద్ధతులు, వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శాస్త్రీయ సాగు విధానాలపై వ్యవసాయ శాఖ అధికారుల నుంచి అవగాహన పొందాలని కోరారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

గార్ల,జూలై26,ప్రభాతవార్త:

ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు మండల కేంద్రంలో జరిగే ప్రజానాట్యమండలి రాష్ట్రస్థాయి సంస్కృతిక పాటల శిక్షణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అలవాల రామకృష్ణ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం చింత ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కళాకారులు తమ ఆట పాటల ద్వారా నూతన చైతన్యాన్ని తీసుకురావడంలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తారని తెలిపారు.